మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి 2లో

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి
మధ్యపత్రంలో

40వ రోజుకు ఉక్కుదీక్షలు 10లో

ఈనాడు కడప
బుధవారం 16 ఆగస్టు 2017 16 పేజీలు


కవాతును తిలకిస్తున్న మంత్రులు, కలెక్టర్, ఎస్పీ


కడప: స్వాతంత్ర్య దినోత్సవంలో ఆకట్టుకున్న పిరమిడ్ విన్యాసాలు


ముప్వన్నెల రంగుల్లో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

పేదలందరికీ ఫలాలు


జాతీయ పతాకానికి వందనాలు సమర్పిస్తున్న మంత్రులు సోమిరెడ్డి, ఆది, కలెక్టర్ బాబూరావు, ఎస్పీబాబూజీ, ఎంపీ సీఎం.రమేష్ తదితరులు

త్యాగధనులను స్మరించుకోవాలి

స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి సోమిరెడ్డి

318 మందికి ఉత్తమ పురస్కారాలు


రూ.149 కోట్ల ఆస్తుల పంపిణీ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య ఫలాలు పేదలకు అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది.. అభివృద్ధే లక్ష్యంగా అందరూ భాగస్వాములు కావాలని జిల్లా బాధ్య మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప పోలీస్ కవాతు మైదానంలో మంగళవారం జిల్లా మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీతో కలిసి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను ఎన్నటికీ మరవకూడదన్నారు. జిల్లా అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.

రైతుల సంక్షేమం కోసం : కడప జిల్లాలో 16.8 శాతం తక్కువగా వర్షపాతం కురిసింది.. ఖరీఫ్‌లో రైతులకు పంట రుణాలుగా రూ.2400 కోట్లు

- మిగతా 7లో


కడప : బాలికల నృత్య ప్రదర్శన


పుల్లంపేట మోడల్‌స్కూల్ విద్యార్థుల విన్యాసం


రుణం.. సగం సగం

దళారీ.. చెప్పిన వారికే బీసీ కార్పొరేషన్ 'రుణసిరి'

కమీషన్ ఇచ్చేలా లబ్ధిదారులతో ముందస్తు ఒప్పందాలు

బృంద రుణాల వ్యవహారంలో రూ.కోటిన్నరకు టెండర్

బినామీ పేర్ల మీద చక్రం తిప్పుతున్న మహిళ



వెనుక బడిన తరగతుల రుణాల్లో దళారులు రంగప్రవేశం చేశారు. రుణాలిప్పిస్తామని వసూళ్లకు తెరతీశారు. అధికార పార్టీ నాయకులను ఆశ్రయించి అధికారులను దారికి తెచ్చుకోవటానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు. పది మందికి వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తే రూ.10 లక్షలు వచ్చేలా కమీషన్లు నిర్ణయించారు. పది ఫెడరేషన్లకు రుణాలు ఇప్పిస్తే ఏకంగా రూ.కోటిన్నర మిగులే. ఎలా వస్తాయి.. అధికారులు అంత సులువుగా దళారులు చెప్పిన వారికి రుణాలు ఎందుకిస్తారు అని ఆలోచిస్తున్నారా.. అయితే ఈ కథనం చదవండి.

కడప సంక్షేమం, న్యూస్‌టుడే : ప్రభుత్వ రుణ వితరణ విధానం దళారులకు వరంగా మారింది. వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు పారదర్శకంగా రుణాలు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వం (జీవో నంబరు 111) కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లాలోని ఒక్కో మండలానికి ఒక్కో కమిటీ ఉంటుంది. మండల స్థాయిలో స్థానిక ఎంపీడీవో ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. మండలాధ్యక్షులు, జడ్పీటీసీ, ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు వర్గాల నుంచి ఒకరు కమిటీలో ఉంటారు. పురపాలక, నగరపాలక సంస్థల్లో కమిషనర్ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వీరితో బాటు సామాజిక సేవా రంగంలోని ముగ్గురిని కమిటీలో సభ్యులుగా నియమిస్తారు. లబ్ధిదారుల ఎంపికలో క్రియాశీలకంగా

- మిగతా 7లో

అక్రమాల్లో రికార్డ్!



దశాబ్దాల దస్త్రాలు మాయం.. అవినీతికి అవకాశం

బినామీ పేర్లతో పట్టాలు.. డీకేటీల మాటునా చేతివాటం

కాశినాయనలో సుస్పష్టం.. జౌకులపల్లిలోనూ ఇదే పరిస్థితి

తవ్వేకొద్దీ అనేక వ్యవహారాలు.. పరాధీనమవుతున్న స్థలాలు

కడప, ఈనాడు : అక్రమాల్లో 'రికార్డు' సృష్టిస్తున్నారు.. అవినీతిని పెంచిపోషిస్తున్నారు. జిల్లా రెవెన్యూశాఖలో కుటిల నీతి నెలకొంది. కాసుల వేటకు దిగిన కొందరు సిబ్బంది అధికారాన్నే బేరానికి పెడుతున్నారు. అనేక మండలాల్లో ఇదే పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో ప్రస్తుతం భూకబ్జాలు పెచ్చుమీరాయి. ప్రభుత్వ భూములను ఆక్రమించి డీకేటీ, ఇనాం పట్టాలతో స్వాహా చేసేసిన ఆనవాళ్లు అనేకం కనిపిస్తున్నాయి. ఆఖరుకు పట్టాలు లేకుండానే కబ్జాల్లో దక్కించుకుంటున్నారు. అన్నిచోట్లా ఓ సమస్య ప్రధానంగా కనిపిస్తోంది. అదే రికార్డుల మాయం. భూకబ్జాలు ఎక్కువగా ఉన్న మండలాల్లో పరిస్థితి

- మిగతా 7లో

గోరఖ్‌పూర్ తప్పిదం ప్రభుత్వానిదే

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్‌పూర్‌లో జరిగిన సంఘటన ప్రభుత్వ తప్పిదమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం వినతిపత్రాన్ని ఐటీఐ కూడలిలోని గాంధీ విగ్రహానికి అందజేశారు. అక్కడి బాబా రాఘవన్ దాస్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో ప్రాణవాయువు అందక 72 మంది చిన్నారుల ప్రాణాలు గాల్లో కలిశాయన్నారు. అక్కడి ముఖ్యమంత్రి ఆక్సిజన్ కొరత లేదని ప్రకటించడం శోచనీయమన్నారు. భాజపా నాయకుల్లో ఎలాంటి పశ్చాత్తాపం లేదన్నారు. సమావేశంలో నాయకులు సత్తార్, చంద్రశేఖర్‌రెడ్డి, నీలి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, తదితరులు

మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా.. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించలేదు. ఇప్పటికైనా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కడపలోని రెండో గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బషీరున్నీసా, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఇన్నేళ్ల స్వాతంత్ర్యంలో మహిళలను స్వాతంత్ర్యం వైపు నడిపించలేకపోయారని అన్నారు. గీతా ముఖర్జీ లాంటి గొప్పనాయకురాళ్లు మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని ఉద్యమం చేశారు. ఇప్పటికీ అది నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషాధిక్య దేశంలో మహిళలు చట్టసభల్లోకి వస్తే వారి ఆటలు సాగవని, బిల్లును తీసుకురావడం లేదని ఆరోపించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే మహిళలకు నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



రెండో గాంధీ విగ్రహం వద్ద కళ్లకు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేస్తున్న మహిళలు

వైభవంగా కృష్ణాష్టమి

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: కృష్ణాష్టమి సందర్భంగా నల్లనయ్యకు భూలోకమా లేక బృందావనమా అన్నట్లుగా రంగ రంగ వైభోగంగా మంగళవారం ప్రొద్దుటూరు కృష్ణాలయంలో విశేష పూజలు నిర్వహించారు. రాధా సమేతంగా కొలువు దీరిన శ్రీకృష్ణున్ని కనులారా చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులతో నిరాజనములు అందుకుంటూ ప్రత్యేక అలంకరణలో స్వామి వారు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు శ్రీకృష్ణాలయ యాదవ సేవ సంఘం వారు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం పట్టణ పురవీధుల్లో శ్రీరుక్మిణీ సత్యభామ శ్రీకృష్ణుని పట్టణోత్సవం నిర్వహించారు



భోజనాలు చేస్తున్న మహిళలు

జిల్లా పరిషత్తు అభివృద్ధిలో ఉద్యోగులు కీలకం

జిల్లా పరిషత్, (న్యూస్‌టుడే, కడప): జిల్లా పరిషత్ అభివృద్ధిలో ఉద్యోగులు చక్కగా పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ గూడూరు రవి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించగా బాధ్య సీఈవో శివారెడ్డి, డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రవి మాట్లాడుతూ.. సమరయోధుల త్యాగల ఫలితంగానే మనం సంతోషంగా ఉన్నామని అధికారులు బాగా పని చేస్తే పేదలకు మేలు జరుగుతుందన్నారు. సీఈవో శివారెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా అందరూ పని చేద్దామన్నారు. అనంతరం ఉద్యోగులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సాంస్కృతిక వికాసం అవసరం

కడప సాంస్కృతికం : చిన్నారుల్లో కళా ప్రతిభ ఉంది. అది సాంస్కృతిక ప్రదర్శన ద్వారానే తెలుస్తుంది. చిన్నారుల్లో ఉన్న సాంస్కృతిక చైతన్యం ప్రదర్శనలతో వెలికి తీయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక కళాక్షేత్రంలో ఆయన 71వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సాగిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి పాఠశాలలో సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు సందర్భాన్ననుసరించి ఉపాధ్యాయులు నిర్వహించాలన్నారు. జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను చాటిందని ఆయన కితాబిచ్చారు. బాలలం మేం బాలలం, మేమే ఇండియన్స్, కొలువైతివా రంగస్వామి వంటి గీతాలకు చిన్నారులు నృత్య ప్రదర్శన చేసి కలెక్టరు బాబూరావు నాయుడు ఇతర అధికారులతో ప్రశంసలు అందుకున్నారు. సాత్విక ఉన్నత పాఠశాల విద్యార్థులు, నేషనల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, సాయిబాబా ఉన్నత పాఠశాల విద్యార్థులు, శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు, వేంకటేశ్వర ఉన్నత పాఠశాల విద్యార్థులు, కేంద్రీయ విద్యాలయం తదితర పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రదర్శన అనంతరం నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు నిర్వాహకులు కలెక్టరు చేతుల మీదుగా జ్ఞాపికలు అందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు ప్రతాప్‌రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో ప్రసంగిస్తున్న జడ్పీ ఛైర్మన్ రవి

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు

బిల్టప్, (కడప) : భారతదేశానికి ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, ఆ ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతామని భారత కమ్యూనిస్టు పార్టీ (భాకపా) జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం కడపలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. ఏడు దశాబ్దాల భారత స్వాతంత్రావనిలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఆర్థిక అసమానతలు, పేదరికం, నిరుద్యోగం, మత విద్వేశాలు, విద్యా విధానం, సాంస్కృతిక సంస్థలపై దాడులు మితిమీరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరో స్వాతంత్ర్యం కోసం ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చంద్ర, కృష్ణమూర్తి, వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.



మేమే ఇండియన్స్ గీతానికి నృత్యాభినయం



జాతీయ జెండా ఎగురవేస్తున్న భాకపా జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య

బాలికను మోసగించిన నిందితుడి అరెస్టు

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న అమ్మాయిలు మోసగాళ్ల మాయమాటలకు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను కంటికిరెప్పలా కాచుకోవాలని డీఎస్పీ రాజేంద్ర సూచించారు. బాలికను మోసపుచ్చి కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. దీనికి సంబంధించి తన కార్యాలయంలో ఎస్బీ డీఎస్పీ చంద్రశేఖర్‌తో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పెనగలూరు మండలం చక్రంపేట సమీపంలోని ఎగువపల్లెకు చెందిన హరి పట్టణంలో కళాశాలకు వెళుతున్న ఓ బాలికను మాటలతో మభ్యపుచ్చాడని తెలిపారు. ప్రేమిస్తున్నానని నమ్మబలికి పెళ్లిచేసుకొంటానని చెప్పి తన స్నేహితుల సహకారంతో ఈఏడాది ఫిబ్రవరి 14న ఆమెను ఇంటి నుంచి కిడ్నాప్ చేశాడన్నారు. కువైట్‌లో ఉంటున్న తన స్నేహితుడు కొరముట్ల సాయి ఆర్థిక సహాయంతో గత ఆరు నెలలుగా చెన్నైలో ఉన్నాడని చెప్పారు. ఈ కాలంలో బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడని చెప్పారు. అమ్మాయి కనిపించకపోవడంతో ఆమె కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసుల దర్యాప్తులో నిందితుడి తీసుకెళ్లినట్లు తెలియడంతో అతని స్నేహితును విచారించగా పూర్తి వివరాలు తెలిశాయన్నారు. ఈ కేసులో ముగ్గురిని గత నెలలో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు. పూర్తి వివరాలతో పోలీసు బృందాలు చెన్నై వెళ్లి వారిని తీసుకొచ్చినట్లు తెలిపారు. హరి తనను మోసపుచ్చిన తీరును బాలిక వివరించిందన్నారు. దీంతో ఆమెను తల్లితండ్రుల సంరక్షణకు పంపామన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు. సమావేశంలో సీఐ మురళి, ఎస్సైలు రాజగోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నిందితుడిని చూపుతున్న డీఎస్పీ రాజేంద్ర

స్టెప్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



2కె పరుగును ప్రారంభిస్తున్న మమత

రవీంద్రనగర్ (కడప), న్యూస్‌టుడే: జిల్లా యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని లక్ష్యా అకాడమి నుంచి 2కే పరుగును నిర్వహించారు. పోటీలను స్టెప్ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి టి. మమత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యువత పట్టుదలతో లక్ష్యాలను సాధించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్ష్యా అకాడమి డైరెక్టర్ పోలిరెడ్డి, స్టెప్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్చిలారీ బోల్తా





బోల్తాపడిన లారీ.. ప్రమాదంలో గాయపడిన డ్రైవర్ నరసింహారెడ్డి

మల్లేల(తొండూరు), న్యూస్‌టుడే: పులివెందుల నుంచి గుంటూరుకు మిర్చిని తరలిస్తున్న ఓ వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు మల్లేల గ్రామంలోని చింతవనం సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. డ్రైవరు నరసింహారెడ్డి అతివేగంగా వాహనం నడపడమే ప్రధాన కారణమని స్థానికులు తెలిపారు. మిర్చిబస్తాల మధ్యలో పడ్డ చోదకుడు నరసింహారెడ్డి స్వలంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని పోలీసులు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. లారీ నుజ్జు అయింది. ఈ ప్రమాద వివరాలను సేకరిస్తున్నట్టు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.


తరలి వచ్చిన త్యాగధనులు.. : రాజంపేట పాఠశాలలో చిన్నారుల వేషధారణలు



భారతీయ పౌరుషాగ్ని : కడప పాఠశాలలో స్వాతంత్య్ర యోధుల వేషాలలో చిన్నారులు


500 అడుగుల జెండాతో పులివెందులలో ర్యాలీ

పోలీసు కవాతు మైదానంలో సంబరాలు

ప్రశంసలందుకున్న చిన్నారుల నృత్యాలు

త్రివర్ణ శోభితం..

సాంస్కృతిక వైభవం

జయ జయ భారత జనయిత్రి అంటూ వేయి కంఠాల పలికిన తరుణం. వందేమాతరం ప్రాంగణం పులకించగా వినిపించిన వైనం. జన్మ భూమి పిలుస్తోందంటూ నినదించిన గళం. నమో నమో జనని అమరావతి అంటూ నర్తించిన నృత్యం. దేశభక్తిని చాటుతూ, నవ సంక్షేమాన్ని కాంక్షిస్తూ చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 71వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీసు మైదానం ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల చిన్నారులు నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అలనాటి వైభవం కనుల ముందుంచారు. పలు ప్రభుత్వ పథకాల ప్రాశస్థ్యాన్ని గీతాల రూపంలో పాడి నర్తించి ఆనందింపచేశారు. వివిధ శాఖల శకటాలు తమ రూపంతో నవ వికాసాన్ని ఎలా తేవాలో తెలుపుతూ అందరినీ ఆలోచింపచేశాయి. సాంస్కృతిక ప్రదర్శనలను ఆసాంతం తిలకించిన మంత్రులు, అధికారులు చిన్నారులను ప్రశంసల్లో ముంచెత్తారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మంత్రి ఆదినారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ తదితర అధికారులు జ్ఞాపికలు అందించారు.

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే


విరిసిన స్వాతంత్య్ర స్ఫూర్తి: కడప ఆలంఖాన్‌పల్లె జడ్పీ పాఠశాలలో విద్యార్థినుల నృత్యం



కడప పీస్ పాఠశాలలో జెండా వందనం




అదుర్స్: పరేడ్ మైదానంలో బాలిక ప్రదర్శన

జయజయ ప్రియభారత జనయిత్రి: కడప పరేడ్ మైదానంలో అలరించిన విద్యార్థినుల నృత్యప్రదర్శన


భళా బాల : బాలుడి విన్యాసం


రాజంపేట : దేశపటం ఆకారంలో విద్యార్థులు


ఉప్పొంగిన దేశభక్తి : కడప మైదానంలో పోలీసుల కవాతు


గాలివీడు బాలికల ఉన్నత పాఠశాలలో ఇండియా రూపంలో నిలిచిన విద్యార్థులు


పోరుమామిళ్ల: ఎన్‌సీసీ విద్యార్థుల ప్రదర్శన

రైల్వేకోడూరు

ఒక్కరోజుకూడా ఆగలేరా..?

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: దేశానికి స్వాతంత్ర్యం వచ్చినరోజు. ఎంతోమంది తమ ప్రాణాలనుసైతం తృణ ప్రాయంగా త్యజించితే మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నాం. ఈఒక్కరోజు మద్యంవంటి సామాజిక వ్యసనాలకు దూరంగా ఉండి మహాత్ములకు నివాళి అర్పించాలని, వారి త్యాగాలను తలచుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. అందుకే మంగళవారం సర్కిల్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలకు అధికారులు సీలు వేశారు. అయినా కొంతమంది మందుబాబులు ఆపుకోలేక అధిక ధరలకైనా మద్యం కొనడానికి ఎగబడ్డారు. ఇదే అదనుగా మరికొందరు దొంగచాటుగా సీసాలను తీసుకువచ్చి విక్రయించడం ప్రారంభించారు. అంత ధరపెట్టలేని ఓ మందుబాబు అధికారులకు సమాచారమిచ్చాడు. దీంతో ఎక్సైజ్ సీఐ శివసాగర్ ఎస్సైలు సుధాకర్, జహీర్‌అహ్మద్‌తో కలసి దాడులు నిర్వహించారు. రెడ్డివారిపల్లె వంతెన సమీపంలో శివవెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనివద్దనుంచి 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గొలుసువ్యాపారాలకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

మంచిపనికి సత్కారం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండలపరిధిలోని శెట్టిగుంట గ్రామానికి చెందిన సాదక్‌వలి అనేవ్యక్తి తన సొంత ఖర్చులతో ఆ పంచాయతీలోని ప్రతిఇంటికి మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు రైల్వేకోడూరు రేంజర్ నయీంఅలీ తెలిపారు. పచ్చదనం విస్తరణకు కృషిచేస్తున్న ఆయనను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కార్యాలయంలో సత్కరించారు.



వ్యవసాయానికి ఆయువుపట్టు 'మార్కెటింగ్'.. రైల్వేకోడూరు ప్రాంతంలో తమ దిగుబడులను విక్రయించుకోవడానికి రోడ్డెక్కుతున్న రైతన్నలు

ఉద్యాన పంటల సాగులో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉంది. గడచిన ఏడాదిలో ఉద్యాన పంటలలో రూ.34,000 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. 18 శాతం వృద్ధిరేటు సాధించాం. ఈ ఏడాది 23 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నాం.

- ఈనెల 12న మీడియాతో రాష్ట్ర ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి



పంటపొలాలకు రవాణా సదుపాయాలు మృగ్యం.. పొలంలోకి ట్రాక్టరు వెళ్లిరావాలంటే ఇదీ పరిస్థితి


ఉద్యానసాగులో మూడో స్థానం ..

వసతుల కల్పనలో చివరిస్థానం

పంటపొలాలకు రోడ్లూ కరవే

మార్కెటింగ్‌పై అవగాహన అంతంతమాత్రం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్న ప్రొద్దుటూరు అరటి, రైల్వేకోడూరు బొప్పాయి, మామిడి, చీనీ, నిమ్మ అంటుమొక్కలు, వీరబల్లి బేనీషా.. ఇలా ఉద్యాన సాగులో మన జిల్లా దేశంలోని ఏ ప్రాంతానికీ తీసిపోదు. మనిషెత్తు అరటి గెలలు కాయించినా - ఇతరదేశాల శాస్త్రవేత్తలను ఆకర్షించగలిగినా అది మన జిల్లా రైతాంగానికే సాధ్యం. ఇక్కడ పండించిన అరటి, పనసపండ్లను ఒకప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్‌కు అందించి ఆయనచేతనే శభాష్ అనిపించుకున్నారు రైల్వేకోడూరుకు చెందిన అభ్యుదయరైతు వెంకటరామరాజు(ఐసీఏఆర్ అవార్డు గ్రహీత). వ్యవసాయంలో సేంద్రియం, రసాయనాలను రెండింటినీ సమపాళ్లలో సాగుచేసి చూపగల సత్తాఉన్న రైతాంగం మనసొంతం. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం రైతుల కష్టాలు మెండుగా ఉంటున్నాయి. జిల్లాపరిధిలో సుమారు 2.40 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. ఇందులో అధికభాగం ఉద్యాన పంటలే. పంటపొలాలకు సరైన రోడ్డుమార్గాలు లేవు. పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు విక్రయించుకునే సదుపాయం లేదు. రైతుమార్కెట్లు ఇక్కడ కానరావు. పశువైద్యం, పంటల నిల్వ వసతులు, వ్యవసాయాధారిత పరిశ్రమల వంటి ఏర్పాట్లు మృగ్యమవుతున్నాయి. ఎంతసేపు రైతుల రెక్కల కష్టంతప్ప వారికి ప్రయోజనం కల్పించే అంశాలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి.



పశువైద్యం.. తీరు అధ్వానం

పథకాలు, రాయితీలతో కొంత సాంత్వన: వ్యవసాయ యాంత్రీకరణ, రాయితీలో విత్తనాలు, ఎరువుల మంజూరుతో రైతులకు కొంత సాంత్వన కలుగుతోంది. ప్రభుత్వం ఉపాధిహామీ పథకంద్వారా పండ్లతోటల పెంపకాలను ప్రోత్సహిస్తోంది. ఉచితంగా మొక్కల పంపిణీ, మూడేళ్లపాటు ఆ మొక్కల పెంపకానికి కావలసిన పెట్టుబడులను అందిస్తుండడం మంచి విషయం. అయితే ఉద్యానసిరికి ఆలవాలమైన మన జిల్లాలో వ్యవసాయాధారిత పరిశ్రమలు అవసరం. పండ్లరసాల పరిశ్రమలు, అరటినార సంబంధమైన ఉత్పత్తుల కేంద్రాలు, బొప్పాయి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పితే రైతులకు మరికొంత ఉత్సాహం అందించినవారవుతారు. ఇలాంటి ఆధారాలు లేకపోవడంతో సాగుచేసే ప్రతిరైతు తప్పనిసరిగా దళారీవ్యవస్థపై ఆధారపడాల్సివస్తోంది. వారు చెప్పే ధరలు గిట్టుబాటు కాకపోయినా ప్రత్యామ్నాయం లేక వారికే పంటలను విక్రయించుకుంటున్నారు. ఈవిధానాలతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండిపడే అవకాశాలు లేకపోలేదు. ఉద్యానానికి ఊతమిస్తే జాతీయస్థాయిలో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవడం ఏమంత కష్టమైన పనికాదని రైతులు అభిప్రాయపడుతున్నారు.

తుంగభద్ర నీళ్లు రానందునే..

మాది అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకా తిరుమలాపురం. మా ప్రాంతానికి తుంగభద్ర నది నుంచి నీళ్లు వస్తుండేవి. అప్పుడు పంటలు బాగా పండేవి. ఇరవైఏళ్ల క్రితం ఆ నీటిని ఆపేశారు. అప్పటినుంచి వ్యవసాయం దినదిన గండంగా మారింది. మా ప్రాంతంలో సుమారు వెయ్యి ఎకరాల్లో చీనీ పంటలను సాగుచేస్తున్నారు. నీటి లభ్యత తగ్గిపోవడంతో ఒకప్పుడు ఎకరాకు 10 టన్నుల దిగుబడినిచ్చే పంటలు ఇప్పుడు మూడు టన్నులకు పరిమితమవుతున్నాయి.



- ఎర్రంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, అనంతపురం జిల్లా రైతు

వసతులు కల్పించాలి


ఏటా రైతులకు నష్టాలే వస్తున్నాయి. పంటల దిగుబడి, నాణ్యత బాగున్నా.. వాటికి తగిన గిట్టుబాటు ధరలు లభించడంలేదు. నియోజకవర్గంలో పాడి పరిశ్రమకు ప్రోత్సాహం లేదు. పశువులకోసం పథకాలు అమలవుతున్నా అవి అంతంతమాత్రమే. ఒకప్పుడు ఇంటికి నాలుగైదు పశువులు ఉండేవి. ఇప్పుడు నాలుగైదు ఇళ్లకు ఒక పశువుకూడా కనిపించడంలేదు. వ్యవసాయంవల్ల ఇంతటి ఆదాయం వస్తున్నా పాలకులు మాత్రం రైతులపై ఉదాసీనతనే ప్రదర్శిస్తున్నారు.



- సాధు శివరామయ్య, రైతు, మైసూరువారిపల్లె

అవగాహనతో ఉత్తమ ఫలితాలు

ఉద్యాన పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలపట్ల అవగాహన కలిగిఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చు. మన ప్రాంతంలో పండుఈగ, పిండినల్లివంటి సమస్యలు పంటలను దెబ్బతీస్తుంటాయి. మార్కెటింగ్ సదుపాయాలను కూడా అందిపుచ్చుకుంటే రైతులు మరింత లాభాలను ఆర్జిస్తారు. ప్రభుత్వం తరపున పంటలకు రాయితీలు లభిస్తున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణ ప్రయోజనకరంగా ఉంటుంది.



- పెద్దిరెడ్డి రేణుకాప్రసాద్, ఉద్యానశాఖ అధికారి, రైల్వేకోడూరు.

ఉత్తమ సీహెచ్‌వోగా కుసుమకుమారి



ప్రభుత్వ విప్ మల్లికార్జునరెడ్డి నుంచి ప్రశంసాపత్రాన్ని స్వీకరిస్తున్న కుసుమకుమారి

చిట్వేలి, న్యూస్‌టుడే: విధి నిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వర్తించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సీహెచ్‌వో కుసుమకుమారి సేవలకు గుర్తింపు లభించిందని వైద్యాధికారులు ప్రశంసించారు. స్వాతంత్ర్యదినోత్సవ సంబరాల్లో భాగంగా మంగళవారం కుసుమకుమారికి ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మం చేతులమీదుగా ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని బహూకరించారు. ప్రశంసలు పొంది చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి గౌరవాన్ని పెంచారని ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

వైఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 109 మంది రక్తదానం



రక్తదానం శిబిరంలో పాల్గొన్న యువత

అనంతరాజుపేట(రైల్వేకోడూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అనంతరాజుపేట వైకోట క్రాస్ వద్ద వైఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 109 మంది రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతరాజుపేట సేవా ఫౌండేషన్ ద్వారా ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వైఏఎస్ఎఫ్ సభ్యులు గిద్దలూరు భాను, శివ, నాగరాజు, వెంకీ, వినోద్, కార్తీక్, శ్రీను, మహేష్, నరేంద్ర, సురేష్, మదు, చందు, చెంగల్రాయుడు, విక్కీ పాల్గొన్నారు.

క్రీస్తులోనే శాంతి మార్గం



ప్రార్థన చేస్తున్న పాస్టర్లు

పెనగలూరు, న్యూస్‌టుడే: క్రీస్తులోనే శాంతిమార్గం ఉందని పాస్టర్ కె.జోసెఫ్ పేర్కొన్నారు. మంగళవారం మండల వ్యాప్తంగా ఉన్న క్రైస్తవుల సంఘ పెద్దలలో మద్రాసు వాసులు కృపా సువార్త ప్రార్థన మందిరంలో కూటములు ఏర్పాటు చేశారు. పలు రకాల కీర్తనలతో అందిరిని అలరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఒక్కసారి గమనిస్తే శాంతి మార్గం పయనిస్తున్న వారు క్రైస్తవులేనని చెప్పారు. బైబిల్ దేవుడు చెప్పిన ప్రతి వాక్యాన్ని సభ్యులు ప్రజలు తెలిపాల్సిన బాధ్యత ఉందన్నారు. పాస్టర్లు శామ్యూల్, ప్రేమ సాగర్, పిలోమోన్, ఎస్తేరమ్మ పాల్గొన్నారు.

కన్నుల పండువగా వేణుగోపాలస్వామి కల్యాణం

చిట్వేలి, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా మంగళవారం రుక్మిణీ-సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణం చిల్లావాండ్లపల్లెలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వందలాదిమంది స్త్రీలు సంప్రదాయబద్ధంగా పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలను వీక్షించారు. ఉదయం నుంచే పూజలను ప్రారంభించిన అర్చకులు తొలత ప్రాతఃకాల పూజలను నిర్వహించి వేణుగోపాలస్వామికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. మేకా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఓబనపల్లె(రైల్వేకోడూరు (గ్రామీణ) : మండల పరిధిలోని ఓబనపల్లె పంచాయతిలోని బయనపల్లెలో కృష్టాష్ణమిని పురస్కరించుకుని మంగళవారం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన దేశభక్తిని పెంపొందించడం తమ బాధ్యతగా భావించాలని గ్రామస్థులు కోరారు. హిందూ యువశక్తి దళ్ అధ్యక్షుడు కస్తూరి శ్రీధర్, ఓంకార ఆశ్రమ నిర్వాహకులు ఉదయానందస్వామి పాల్గొన్నారు.

పుల్లంపేట: మండల కేంద్రమైన పుల్లంపేటలోని భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులకు భగవద్గీత 15వ అధ్యాయంలోని శ్లోకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు దాత అవ్వారు వెంకటసుబ్బయ్య బహుమతులను అందించారు. వేడుకలు సందర్భంగా దాతల సహకారంతో రెండు వేల మందికి అన్నదానం నిర్వహించారు.



అలంకరణలో గోపాలకృష్ణుడు

హనుమంతుడికి ప్రత్యేక పూజలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట బజారువీధిలో వెలసిన ఆంజేయస్వామి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎండు ఫలాలతో స్వామి వారిని చక్కగా అలంకరించారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉత్తమ పనితీరుకు ప్రశంస



మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని స్వీకరిస్తున్న శ్రీనివాసులు

చిట్వేలి,న్యూస్‌టుడే: ఏడదిగా చిట్వేలి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించినందుకుగాను హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులుకు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ ప్రశంసాపత్రాన్ని అందించారు. మంగళవారం కడపలో జరిగిన స్వాతంత్ర్య వేడకల్లో ఈయనుకు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మరింత బాధ్యతగా విధులు నిర్వహించేందుకు ఈ ప్రశంసా పత్రం ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ఎస్సై డాక్టర్ నాయక్, సిబ్బంది, ప్రజలు హడ్‌కానిస్టేబుల్‌ను అభినందించారు.

రైల్వేకోడూరు



రైల్వేకోడూరు : కార్యాలయంవద్ద జెండా వందనం చేస్తున్న తహసీల్దారు చెండ్రాయుడు, సిబ్బంది



చిట్వేలి : పోలీసుఠాణాలో జెండా వందనం చేస్తోన్న ఎస్సై, సిబ్బంది



రైల్వేకోడూరు : జిల్లా ఇన్‌ఛార్జ్‌మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్సై వెంకటేశ్వర్లు... విశిష్ట సేవాపథకం అందుకుంటున్న హెడ్‌కానిస్టేబుల్ వలి... ప్రశంసాపత్రం అందుకుంటున్న కానిస్టేబుల్ ఉదయ్... ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆరై ఫణికృష్ణ



రైల్వేకోడూరు : తెదేపా పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన కస్తూరి



రైల్వేకోడూరు : మండలపరిషత్ కార్యాలయంవద్ద జెండావందనం కార్యక్రమంలో ఎంపీపీ, అధికారులు



పెనగలూరు : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఇర్షాద్‌బేగం వందనం



రైల్వేకోడూరు : బాలికోన్నత పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న జడ్పీటీసీ రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతాదేవి



చిట్వేలి : మండల రెవెన్యూ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న గుండయ్యనాయుడు, తహసీల్దారు పార్వతి



పెనగలూరు : మంత్రి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న విద్యుత్తు శాఖ ఏఈ అబ్దుల్ జబ్బార్



పెనగలూరు : ప్రభుత్వ విప్, ఆర్డీవో చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందు కుంటున్న గృహనిర్మాణ శాఖ ఏఈ కృష్ణయ్య



ఓబులవారిపల్లె: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండావందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు, నాయకులు



ఓబులవారిపల్లె: విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందిస్తున్న ఎంపీపీ

త్రివర్ణ పతాకం రెపరెపలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: 71ఏళ్ల స్వాతంత్ర్య భారతావని. మంగళవారం మరోసారి స్వాతంత్ర్య సంబరాలు మిన్నంటాయి. నింగికెగిసిన మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ, పార్టీ కార్యాలయాలు, పాఠశాలలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ నియోజకవర్గ బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు జాతీయజెండాను ఎగురవేసి వందన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుదశాబ్దాల కాలంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. విద్య, వైద్యం, మౌళికరంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నట్లు చెప్పారు.

◆ రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు చెండ్రాయుడు, ఉప తహసీల్దారు మోహనకృష్ణ జాతీయజెండాను ఎగురవేశారు.

◆ మండలపరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ అనసూయమ్మ, ఎంఈవో రామయ్య, ఇతర సిబ్బంది జాతీయజెండాను ఎగురవేసి వందన కార్యక్రమాలు సమర్పించారు.

◆ బాలికోన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో జెండావందన కార్యక్రమాలను నిర్వహించారు.

◆ పట్టణంలోని మదరసాలలో ముస్లింసోదరులు పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ సలాం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయజెండాను ఎగురవేశారు.

◆ హెచ్ఎంఎం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ దేవసుందరం, ప్రధానోపాధ్యాయుడు కటాక్షం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

◆ ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జెండావందన కార్యక్రమాలు, మిఠాయిల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడిచేశారు.

◆ అగ్నిమాపకశాఖ, ఎల్ఐసీ, పోలీస్‌స్టేషన్, అటవీశాఖ, నీటిపారుదల, వ్యవసాయశాఖల కార్యాలయాల్లో జెండావందనం జరిగింది. కార్యదళం ఆరై అలీబాషా, ఎఫ్ఆర్వో రమణారెడ్డి చేతుల మీదుగా ఆర్ఎస్సైలు లక్ష్మయ్య, రవికుమార్‌తోపాటు యాభై మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. సాయంత్రం పట్టణపరిధిలోని అభాగ్యులకు అన్నదానం చేశారు.

◆ ఎమ్మార్పీఎస్ రాష్ట్రనాయకుడు వెంబడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఆపార్టీ కార్యకర్తలు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు.

పెనగలూరు: పెనగలూరు పోలీసుస్టేషన్‌లో ఎస్సై శివప్రసాద్, సిబ్బంది జెండాను ఎగురవేసి వందనం చేశారు. తహసీల్దార్ శిరీష, జెండాను ఎగుర వేశారు. ఎంపీపీ ఇర్షాద్ బేగం మండల పరిషత్తు కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య త్యాగ మూర్తులపై ఎంపీడీవో ప్రతాప్ వివరించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో ఎం. శ్రీనివాసులు, సిబ్బంది జెండాను ఎగుర వేశారు. ఆదర్శ పాఠశాల, కస్తూర్బా, పెనగలూరు, ఎన్ఆర్‌పురం, కట్టావారిపల్లి, నల్లపురెడ్డిపల్లి, కొండూరు, నాయుడువారిపలి, చక్రంపేట, ప్రాథమిక పాఠశాలలో పతాకావిష్కరణ చేశారు. శ్రీ సాయి విజ్ఞాన్, శ్రీ సాయి వికాస్ ఆంగ్ల ప్రైవేటు పాఠశాలలోవేడుకలు నిర్వహించారు. ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, ప్రిన్సిపల్ డానియేల్, జిలాని బాషా, కోఆప్షన్ సభ్యుడు షామీర్ బాషా ఉపాధ్యాయులు, కె. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు గ్రామీణ: అనంతరాజుపేట పంచాయతీలోని ఉద్యానకళాశాల ఆవరణంలో అసోసియేట్ డీన్ డాక్టర్ రామకృష్ణ జెండా ఎగురవేశారు. శాస్త్రవేత్తలు శ్యాంసుందర్‌రెడ్డి, అరుణోదయం, తనూజ పాల్గొన్నారు. మైసూరువారిపల్లెలో సర్పంచి రామ్మోహన్ ప్రాథమిక పాఠశాలలో, బంగ్లామిట్ట ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచి మావిల్ల సుబ్రహ్మణ్యం, వీపీఆర్ కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో, ఉర్లగట్టుపోడు పాఠశాలలో సర్పంచి కడప శ్రీధర్, మాధవరంపోడులో సర్పంచి రామరాజు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంఈవో రామయ్య పాల్గొన్నారు.

పెనగలూరు: జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు చేతుల మీదుగా పెనగలూరు విద్యుత్తు శాఖ ఏఈ అబ్దుల్ జబ్బార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గృహ నిర్మాణశాఖ ఏఈగా పని చేస్తున్న కృష్ణయ్యకు ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జున రెడ్డి, ఆర్డీవో వీరబ్రహ్మం ప్రశంసాపత్రాన్ని అందించారు.

పుల్లంపేట : ఎంపీడీవో, తహసీల్దారు, ఎమ్మార్సీ, వెలుగు, ఉపాధి కార్యాలయాల వద్ద ఎంపీపీ రజిని జెండాను ఎగుర వేసి వందనం చేశారు. పీవీజీపల్లె ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ వెంకటసుబ్బమ్మ జెండా ఎగురవేశారు. ఎంపీటీసీ నరసింహులు, సర్పంచులు సుమతి, సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడునాయుడు, ముస్తాక్, రాజేశ్వరి, నాగేశ్వరి, చంద్రకళ, తహసీల్దారు గౌరీశంకరరావు, ఎంపీడీవో ఎస్ఎండీహుస్సేన్, ఎంఈవో రంగనాథయ్య, ఈవోపీఆర్డీ నాగార్జునరావు, ఏపీవో చంద్రకళ, ఏపీఎం వెంకటరమణ, వైద్యాధికారి దేవేంద్రరెడ్డి, డీటీ మురళీకృష్ణ పాల్గొన్నారు.

చిట్వేలి : రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పార్వతి, ఉన్నత పాఠశాలలో తాత్కాలిక మండల అధ్యక్షుడు గుండయ్యనాయుడు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో ఎస్. మస్తాన్‌వల్లీ, సిబ్బందితో కలిపి త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

◆ చిట్వేలి పోలీసు ఠాణాలో పోలీసు సిబ్బందితో కలసి ఎస్సై డాక్టర్ నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

◆ మండల కేంద్రం చిట్వేలిలోని పంచాయతీ కార్యాలయంలో ఉపసర్పంచి ఉమామహేశ్వరరెడ్డి, కార్యదర్శి శ్రీకారం ప్రసాద్‌లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. కో-ఆప్షన్ సభ్యుడు గులాంబాషా, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



పుల్లంపేట : త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న ఎంపీపీ మండల స్థాయి నాయకులు



పుల్లంపేట : భరతమాత వేషధారణతో పాటు త్రివర్ణాలతో

◆ స్థానిక మండల భాజపా కార్యాలయ ప్రాంగణంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకేపాటి వెంకటరెడ్డి కార్యకర్తల సమక్షంలో త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు.

మంగంపేట(ఓబులవారిపల్లె): ఏళ్ల తరబడి కుటుంబానికి దూరంగా ఉంటూ ఎముకలు కొరికే చలిలో(-50డిగ్రీలు) పాకిస్థాన్ సరిహద్దులోని సియాచిన్ కొండల్లో భారతయుల కోసం మన జవాన్లు చొరబాటుదారుల్ని రానీయకుండా ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి వీరోచితంగా పోరాడుతున్నారే వారే నిజమైన హీరోలని ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ) ఎండీ వెంకయ్యచౌదరి పేర్కొన్నారు. మంగంపేటలో ఈ విద్యాసంవత్సరం ఏపీఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓక్రిడ్జ్ పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. జనరల్ మేనేజర్లు కేదర్‌నాథ్‌రెడ్డి, శివబాబు, బెనర్జీ, సగినాల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ వెంకటేశ్వరాజు, ఉపాధ్యక్షులు గునిపాటి చెన్నరాయుడు, తెదేపా బాధ్యుడు వాసుదేవరెడ్డి, ఎంపీడీవో, ఎంఈవో హాజరయ్యారు.

◆ మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం. వేణుగోపాల్‌స్వామి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

రైల్వేకోడూరు : తమతమ శాఖల్లో మంచి పనితీరు, ప్రతిభ ప్రదర్శించినవారికి జిల్లాకేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల కార్యక్రమాల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టరు బాబూరావ్‌నాయుడు, ఎస్పీ బాబూజీ అట్టాడ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. రైల్వేకోడూరు ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ వలి, కానిస్టేబుళ్లు ఉదయ్, ఈశ్వర్ ఈ పత్రాలను అందుకున్నారు. ఆరై ఫణికృష్ణ ప్రశంసాపత్రం పొందారు.

జిల్లాలో ఒకే ఒక్కరు.. : రైల్వేకోడూరు మండలపరిషత్ కార్యాలయంలో బాధ్య ఎంపీడీవోగా, విస్తరణాధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వి. సంజీవరావుకు జిల్లా ఉత్తమ ఈవోపీఆర్డీగా అవార్డు లభించింది.



రైల్వేకోడూరు గ్రామీణ : ఉద్యానకళాశాలలో జెండా ఎగురవేస్తున్న శాస్త్రవేత్తలు



ఓబులవారిపల్లె: మంగంపేట ఏపీఎండీసీ పాఠశాల వద్ద జెండాను ఎగరవేస్తున్న ఎండీ



పుల్లంపేట : పిరమిడ్‌లో విన్యాసాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



పుల్లంపేట : ఏపీఎంఎస్ ఆకృతిలో ఆదర్శపాఠశాల విద్యార్థులు

ప్రపంచ విశ్వ విద్యాలయ పోటీలకు సాయిశరణ్‌రెడ్డి



కడప క్రీడలు, న్యూస్‌టుడే: ప్రపంచ విశ్వవిద్యాయాల టెన్నిస్ పోటీలకు బైరెడ్డి సాయిశరణ్‌రెడ్డి ఎంపికయ్యాడు. ఈ నెల 19 నుంచి సెప్టెంబరు 1వ తేదీ వరకు చైనాలోని చైనా తైపీలో ఈ ప్రపంచ విశ్వ విద్యాలయాల టెన్నిస్ గేమ్స్ పోటీలు జరగనున్నాయి. బైరెడ్డి సాయిశరణ్‌రెడ్డి భారత విశ్వవిద్యాలయాల తరపున ఈ పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న మొదటి వ్యక్తి ఇతనే కావడం జిల్లాకు గర్వకారణం. ఇతను జమ్మల మడుగులోని పెద్దముడియం నివాసి. ఇది వరకే కజకిస్తాన్, స్పెయిన్, ఈజిప్ట్, బ్యాంకాక్, చైనా, టర్కి, శ్రీలంక దేశాల్లో జరిగిన పలు అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంట్లలో పాల్గొన్నారు. మరోసారి అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు సాయిశరణ్‌రెడ్డి ఎంపిక కావడం పట్ల తల్లి దండ్రులతో పాటు సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు జయరామ్, అఫ్జల్, కోచ్ విజయకుమార్, నాగేశ్వరరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. హర్యాణలోని ఈసర్ ప్రాంతంలో జరిగిన అఖిల భారత టెన్నిస్ పోటీల్లో టీం ఈవెంట్‌లో సత్తాచాటి 4వ స్థానంలో తన జట్టును ఇతను నిలిపాడు. అందులో 32 మందిని టీమ్ సెలెక్షన్‌కు ఎంపిక చేయడం జరిగింది. ఈ టీమ్ సెలెక్షన్‌లో ప్రతిభ కనబరిచిన వారికి ఈ నెల 1 నుంచి 16వ తేదీ వరకు హర్యాణలోని ఈసర్ ప్రాంతంలో శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 17న వరల్డ్ యూనివర్శిటీ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనేందుకు చైనాలోని చైనాతైపికి సాయిశరణ్‌రెడ్డి వెళుతున్నాడు.

సీనియర్ మహిళల కడప జిల్లా జట్టు ఎంపిక.. ఈ నెల 18 నుంచి 23వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో సీనియర్ సౌత్‌జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే కడప జిల్లా మహిళల జట్టుకు ఈ నెల 13న జిల్లా స్థాయి ఎంపికలను చేపట్టారు. అందులో ప్రతిభ కనబరిచిన మహిళలను సీనియర్ జిల్లా జట్లుకు ఎంపిక చేశారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే కడప జట్లును మంగళవారం కడప జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, వెంకట శివారెడ్డి, రామ్మూర్తిలు ప్రకటించారు.

ఎంపికైన సీనియర్ మహిళల కడప జిల్లా జట్టు ఇదే: శ్రీలక్షి (కెప్టెన్), రోజా (వైస్ కెప్టెన్), జ్యోతి (వికెట్ కీపర్), మౌనిక, నాగమణి, శిరీషా, ఓబులమ్మ, హరిప్రసన్న, దివ్యశ్రీ, రాజేశ్వరి, మణి, పల్లవి, జ్యోషిక, శివతేజ, శ్రీవాణి, శ్రీజ, నాగలక్ష్మి, నందిని ఎంపికయ్యారు. మేనేజరుగా పద్మావతి వెళ్లనున్నారు.

కడప హౌస్ చరిత్రలో చిరస్థాయిగా నిలవాలి





రిమ్స్‌లో వృద్ధురాలిని పరామర్శిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ టి.బాబూరావు నాయుడు... కడపహౌస్‌లో జరిగిన కార్యక్రమంలో పాటలు పాడుతున్న డీపీవో సుబ్రహ్మణ్యం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడప కీర్తిని చాటిచెప్పేలా కడప హౌస్ తయారు కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. కడపలోని పాత కలెక్టర్ బంగళాను ప్రస్తుత కలెక్టర్ బాబూరావునాయుడు కడప హౌస్‌గా మార్పు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని పాత కలెక్టర్ బంగళాను కడప హౌస్‌గా నామకరణం చేస్తూ జడ్జీ శ్రీనివాస్ ప్రారంభించారు. అక్కడే అట్ హోంకు తొలిసారిగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు చరిత్ర ఉందని దాన్ని ఇక్కడ ప్రదర్శించడం మంచి ఆలోచనన్నారు. కలెక్టర్ బాబూరావు మాట్లాడుతూ.. రెవెన్యూ సిబ్బంది సహకారంతో కడప హౌస్‌ను రూపుదిద్దామని ఇందులో వీవీఐపీలకు బసతో పాటుగా జిల్లాలోని ముఖ్యమైన సమావేశాలు ఇక్కడ తక్కువ ఖర్చుతో నిర్వహించుకునేలా ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. అనంతరం ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ బాబూజీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీపీవో సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన పాట కచేరి అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో జేసీ-2 శివారెడ్డి, ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వర్రావు, డీటీసీ బసిరెడ్డి, సీపీవో తిప్పేస్వామి, జేడీ ఠాగూర్‌నాయక్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాషా తదితర అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో శుద్ధిజల కేంద్రం ప్రారంభం

కడప రిమ్స్ : రిమ్స్‌లో వసతులు చాలా బాగున్నాయని జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు సంతృప్తిని వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా ప్రధాన న్యామూర్తి శ్రీనివాస్‌తో కలసి పరిశీలించారు. విశాఖపట్నానికి చెందిన రాజు వైజ్ఞేష ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ఎండీ ఆనందరాజ్ రూ.5 లక్షలతో ఇచ్చిన శుద్ధి నీటి జలమందిర్ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. అనంతరం రిమ్స్‌లో ఉన్న గుడ్ హార్ట్ ఫౌండేషన్ బాధితులను పరామర్శించారు. మైథిలీ లైఫ్ సైన్సెస్ సంస్థ డైరెక్టర్ రజితారెడ్డి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ రెసిడెన్స్ వైద్యులు ఉచితంగా అందించిన రూ.80 వేలు విలువ చేసే 5 కేవీ ఇన్వర్టర్ ప్రధాన శస్త్రచికిత్స విభాగంలో, అత్యవసర శస్త్రచికిత్స విభాగంలో 2 కేవీ ఇన్వర్టర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్, సీనియర్ రెసిడెన్స్ వైద్యులు చంద్రశేఖర్, డాక్టర్ గౌస్, యువరాజ్, దినేష్, దినకర్, గోపి, రెడ్డి ప్రసాద్, సురేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.



నందలూరు తపాలాశాఖ కార్యాలయంలో తల్లకిందులుగా ఎగురవేసిన జాతీయ పతాకం

తపాలా.. జెండా తలకిందులా!

నందలూరు, న్యూస్‌టుడే : 71 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నందలూరులోని తపాలా కార్యాలయంలో మంగళవారం జాతీయ పతాకాన్ని ఎగురువేసి వందనం సమర్పించారు. అయితే జెండా కట్టేవారు కాని, ఎగురవేసిన వారు కాని, వందనం సమర్పించిన వారు ఎవరేగాని త్రివర్ణపతాకం తలకిందులుగా ఉన్న విషయాన్ని గుర్తించలేదు. వీరు జెండా ఎగురవేసిన తీరు చూసి జాతీయ పతాకంపై తపాలాశాఖ అధికారులకే అవగాహన లేకుంటే ఎలాగని స్థానికులు విమర్శలు వ్యక్తం చేశారు.

కడప వాసికి అరుదైన పురస్కారం

● రాష్ట్రపతి పోలీసు విశిష్టసేవా పతకం అందుకున్న పటాలం కమాండెంటు



సీఎం చంద్రబాబు చేతులమీదుల రాష్ట్రపతి పోలీసు విశిష్టసేవా పతకం పొందుతున్న రాజాకిషోర్‌బాబు

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం ఏపీఎస్పీ పదకొండో పటాలం కమాండెంటుగా పనిచేస్తున్న గగ్గుటూరు రాజాకిషోర్‌బాబు 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని తిరుపతిలోని తారకరామ మైదానంలో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా రాష్ట్రపతి పోలీసు విశిష్ట సేవా పతకాన్ని అందుకున్నారు. కడప నగరంలోని ఎర్రముక్కపల్లె ప్రాంతానికి చెందిన ఈయన 1983లో ఎస్సైగా ఉద్యోగంలో చేరారు. 2014లో ఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో కడప జిల్లా సిద్దవటంలోని ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్‌కు కమాండెంటుగా వచ్చారు. ఈ ఏడాది జనవరి 26న జరిగిన గణతంత్ర వేడకల్లో రాష్ట్రపతి పోలీసు విశిష్టసేవా పతకానికి ఎంపికయ్యారు. ఈమేరకు మంగళవారం తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సీఎం చేతులమీదుగా పతకాన్ని అందుకున్నారు.

బ్యాటింగ్‌లో అదరగొట్టిన నెల్లూరు



బ్యాటింగ్‌లో రాణించిన రేవంత్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా కడప జిల్లా స్థానిక వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో మంగళవారం నుంచి ప్రారంభమైన నాలుగో మ్యాచ్‌లో చిత్తూరు, నెల్లూరు జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 103 ఓవర్లలో 251 పరుగులు చేసింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో రేవంత్‌రెడ్డి 83 పరుగులు (13 ఫోర్లు), సుబ్రమణ్యం 54 పరుగులు (08 ఫోర్లు), ఫర్హాద్ 54 పరుగుల (09 ఫోర్లు)తో నాటౌట్‌గా నిలిచాడు. చిత్తూరు బౌలింగ్‌లో లిఖిత్ కుమార్, దీపక్ రామానుజ చెరో 2 వికెట్లు తీశారు.

కుప్పకూలిన తూర్పుగోదావరి.. కేఎస్ఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో విశాఖపట్నం, తూర్పుగోదావరి జట్లు ఢీకొన్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు కేవలం 32.1 ఓవర్లలోనే 64 పరుగులకు ఆలౌట్ అయింది. తూర్పుగోదావరి జట్టులో ఒకే ఒక్కడు (కునల్‌సింగ్ 11 పరుగులు) మాత్రమే రెండెంకల స్కోరు చేయడం గమనార్హం. విశాఖపట్నం జట్టు బౌలింగ్‌లో నితీష్‌కుమార్ రెడ్డి 5 వికెట్లు, నికిలేశ్వర్ మూడు వికెట్లతో తూర్పుగోదావరి జట్టును కుప్పకూల్చారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖపట్నం జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 55 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో విశాఖపట్నం జట్టు రాహుల్ 27 పరుగులు (3 ఫోర్లు), సుశీల్ 29 పరుగుల (2 ఫోర్లు)తో నాటౌట్‌గా ఉన్నాడు. తూర్పు గోదావరి జట్టు బౌలింగ్‌లో సూర్య చైతన్య 3 వికెట్లు, సందేశ్ 2 వికెట్లు తీశారు.

కృష్ణ, పశ్చిమ గోదావరి మధ్య హోరాహోరీ.. స్థానిక కేఓఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో కృష్ణ, పశ్చిమగోదావరి జట్లు తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్ తీసుకున్న బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జట్టు 39.4 ఓవర్లలో 111 పరుగులు చేసి ఆలౌట్ అయింది. బ్యాటింగ్‌లో తేజ ఒక్కడే 38 పరుగుల (6 ఫోర్లు, 1 సిక్స్)తో రాణించాడు. కృష్ణ జట్టు బౌలింగ్‌లో సుభాని 4 వికెట్లు, చక్రి 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణ జట్టు 35.5 ఓవర్లలో 128 పరులకు అలౌట్ అయింది. సుభాని 61 పరుగులు (10 ఫోర్లు) చేసి ఆల్‌రౌండ్ ప్రతిభ చూపడం గమనార్హం. పశ్చిమగోదావరి జట్టు బౌలింగ్‌లో లిఖిత్ ఆరు వికెట్లు తీశాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమ గోదావరి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 11 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 14 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో జాన్ 12 పరుగులతో నాటౌట్‌గా నిలిస్తే, కృష్ణ జట్టు బౌలింగ్‌లో మనాస్ 2 వికెట్లు తీశాడు. **స్కోరు వివరాలు:** పశ్చిమ గోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్- 111/10, కృష్ణ జట్టు మొదటి ఇన్నింగ్స్- 128/10, పశ్చిమ గోదావరి జట్టు రెండో ఇన్నింగ్స్- 14/3

పేదలందరికీ ఫలాలు



వల్లూరు : వేదాస్ పాఠశాలలో త్రివర్ణ పతాకం ప్రదర్శన



కలసపాడు: సెయింట్ ఆంతోనీస్ పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు

(మొదటిపేజీ తరువాయి) మంజూరు చేశాం. 54 వేల క్వింటాళ్ల విత్తనాలు, 2690 మెట్రిక్ టన్నుల సూక్ష్మ పోషకాలను రైతులకు అందించాం. వ్యవసాయ యంత్రాలకు రూ.43.19 కోట్లు మంజూరు చేశాం. జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.25.73 కోట్లు మంజూరు చేశాం. 42 రెయిన్‌గన్లు, మరో 312 బిందు పరికరాలను అందుబాటులో ఉంచాం. ఏప్రిల్, మే నెలల్లో రైతుల నుంచి సుమారు 1.83 లక్షల క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశాం.

1.55 లక్షల ఎకరాలకు సాగునీరు : జిల్లాలో వివిధ ప్రాజెక్టుల ద్వారా సుమారు 1.55 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేశాం. గాలేరు నగరి సుజల స్రవంతి మొదటి దశ పనులు ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తికానున్నాయి. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 1.59 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సుమారు 95 శాతం పనులను పూర్తి చేశాం. పాపాఘ్ని నదిపై సబ్ సర్ఫేస్ డ్యాం నిర్మించేందుకు రూ.26.36 కోట్లు మంజూరయ్యాయి. కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సుమారు 3180 పూడికతీత పనులకు రూ.219 కోట్లు, 1056 చెక్ డ్యాంల నిర్మాణం కోసం రూ.102 మంజూరయ్యాయి. ఝరికోన ప్రాజెక్టు పనుల కోసం రూ.97 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

ప్రజాశ్రేయస్సే లక్ష్యం : రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. 1100 కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అధికారుల చేత పల్లె నిద్ర చేయిస్తున్నారు. రైతుల సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రతి గురు, శుక్రవారాల్లో రెవెన్యూ అధికారులు క్షేత్ర పర్యటనలు చేసి రైతుల సమస్యలు పరిష్కరించనున్నారు.

పంట సంజీవనిలో కడప ప్రథమం : వర్షం నీటిని భూమిలోనికి ఇంకిపోయేలా చేసేందుకు పంట సంజీవని కార్యక్రమం చేపట్టాం. 37,300 ఫారంపాండ్ల కోసం రూ.76.60 కోట్లు ఖర్చు చేశాం. 800 కిలోమీటర్ల మేర సిమెంటు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాము. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. తాగునీటి కోసం 209 గ్రామాలకు రూ.87.40 కోట్లు మంజూరయ్యాయి. దీపం పథకంలో 1.15 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశాం. స్వయం సహాయక బృందాలకు రూ.73.42 కోట్లు వడ్డీలేని రుణాలు మంజూరయ్యాయి. త్వరలోనే పసుపు కుంకుమ కింద సుమారు 3.22 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల చొప్పున పెట్టుబడి నిధిగా మంజూరు చేస్తున్నాం. ఎన్టీఆర్ వైద్య సేవల్లో భాగంగా సుమారు 70 వేల మందికి రూ.193.16 కోట్ల వ్యయంతో మెరుగైన వైద్యం అందించాం. సర్వశిక్షా అభియాన్‌లో సుమారు 1.78 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫాం అందించేందుకు రూ.7.30 కోట్లు మంజూరు చేశాం.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం : జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఏటా గండికోట ఉత్సవాలను జనవరి 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నాం. జిల్లాకు మరో రూ.4.25 కోట్లు మంజూరు చేశాం. ఎస్సీ కార్పొరేషన్‌లో 8,115 మంది లబ్ధిదారులకు రూ.150.41 కోట్ల మేర ఆర్థిక సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. బీసీ కార్పొరేషన్‌లో 3688 మందికి 50 శాతం రాయితీతో రూ.73.76 కోట్లు మంజూరు చేసేందుకు నిర్ణయించాం. మైనార్టీ ఆర్థిక సంస్థలో 8577 మందికి వివిధ పథకాల్లో రూ.5.63 కోట్ల మేర లబ్ధి చేకూర్చాం.

క్రీడల అభివృద్ధి కోసం : జమ్మలమడుగు, వేంపల్లె, ప్రొద్దుటూరు, రాయచోటి, కడప నియోజకవర్గాల్లో రూ.10 కోట్ల వ్యయంతో ఐదు స్పోర్ట్స్ కాంప్లెక్సులు నిర్మించేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రతి పంచాయతీకి రూ.5 లక్షలు చొప్పున మంజూరు చేస్తున్నాం.

సమరయోధులకు సత్కారం : జిల్లాలోని ఆరుగురు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి సత్కరించారు. ప్రొద్దుటూరుకు చెందిన సరస్వతమ్మ, రైల్వేకోడూరు మండలం ఉండవగండ్ల పోడు గ్రామానికి చెందిన సీతారావమ్మ, అమ్మన్నమ్మ, చెన్నూరు మండలానికి చెందిన బాల మల్లారెడ్డి, చిలంకూరుకు చెందిన దస్తగిరమ్మ, ఊటుకూరుకు చెందిన నారాయణమ్మలకు సత్కారం జరిగింది. వీరికి రాజ్యసభ్యుడు సీఎం రమేష్ ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు నగదు చొప్పున ప్రకటించారు. ఇంటికో ఉద్యోగం, ఉపాధి అవకాశం కల్పించేందుకు కలెక్టర్ బాబూరావు చర్యలు తీసుకుంటారని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి, ఎంపీ సీఎం రమేస్, ఎమ్మెల్సీ బీటెక్ రవి, బద్వేలు ఎమ్మెల్యే జయరాములు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తుల పంపిణీ : వివిధ శాఖలకు చెందిన సుమారు 52,552 మంది లబ్ధిదారులకు సుమారు రూ.148.02 కోట్ల విలువైన ఆస్తులను మంత్రి సోమిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైకాపా చెందిన ప్రజాప్రతినిధులు ఎవరూ పాల్గొనలేదు. మైదానంలో స్టాళ్లను మంత్రి సోమిరెడ్డి పరిశీలించి కొన్ని వస్తువులు కొన్నారు. అక్కడున్న ట్రాక్టర్‌ను నడిపేందుకు ప్రయత్నించారు. మంగళవారం ఉదయం 8.55 గంటలకు జెండా వందనం చేసిన మంత్రి సోమిరెడ్డి అనంతరం సుమారు గంటపాటు జిల్లా ప్రగతిని చదివారు. శకటాల ప్రదర్శన నెమ్మదిగా సాగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కువగా సాగాయి. సుమారు 319 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. మధ్యాహ్నం 1.40 గంటల వరకు ఉత్సవాలు కొనసాగాయి. కొంత ముందుగానే మంత్రి ఆదినారాయణరెడ్డి ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

అక్రమాల్లో 'రికార్డ్'!

(మొదటిపేజీ తరువాయి) గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. ఇక్కడ కొందరు రెవెన్యూ సిబ్బంది దస్త్రాలు లేకుండా చేసేశారన్న విషయం అధికారికంగానే వెల్లడవుతోంది. రెవెన్యూ కార్యాలయాల్లో దస్త్రాలు అత్యంత కీలకమైనవి. ప్రస్తుతం ఈ-పాలనలో భాగంగా చాలా వరకు దస్త్రాలు, దశాబ్దాల నాటి ప్రతులను ప్రస్తుతం కంప్యూటరీకరణ చేస్తున్నారు. కొన్నింటిని డిజిటలైజేషన్ ద్వారా భద్రం చేస్తున్నారు. అలా చేయకుండా ఉన్న పత్రాలు ప్రతి కార్యాలయంలోనూ గుట్టలుగా కనిపిస్తున్నాయి. వీటిలో ఎంతో విలువైన సమాచారం ఉంది. రెవెన్యూకు అంగాలుగా భావించే 1-బి, ఆర్ఎస్ఆర్, అడంగల్ పహాణీ తదితరాలు ఇదే కోవకు చెందుతాయి. స్కెచ్, మ్యాప్‌లు ఒకప్పటి భూముల స్థితిగతులకు అద్దం పడతాయి. ఈ రికార్డులు కేవలం ఆయా మండల రెవెన్యూ కార్యాలయాల్లో మాత్రమే లభ్యమవుతాయి. అక్కడ కనుమరుగైతే ఆ సమాచారాన్ని తిరిగి పొందడం చాలా కష్టం. దీన్నే అదనుగా ఎంచుకున్న కొందరు అక్రమార్కులు అవినీతికి తెగబడ్డారు. ఎక్కడికక్కడ రికార్డులు మాయం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తద్వారా ప్రభుత్వ స్థలాల్లో పాగా వేసి నకిలీ పత్రాలతో చేజిక్కించుకొంటున్నారు. కాసులకు కక్కుర్తిపడి కొందరు సిబ్బంది ఈ తతంగానికి ఒడిగడుతున్నారు. తగలబెట్టేసిన ఉదంతాలున్నాయి.

అన్నింటా స్పష్టం.. రెవెన్యూలో రికార్డుల మాయాజాలం అడుగడుగునా కనిపిస్తోంది. ప్రస్తుతం కాశినాయన మండలంలో భూఆక్రమాలకు సంబంధించి 'ఈనాడు-ఈటీవీ' లోతుగా అధ్యయనం చేస్తే ఈ విషయం స్పష్టమైంది. స.హ.చట్టం ద్వారా భూములు, లబ్ధిదారుల వివరాలను అడిగితే ఆ సమాచారం తమ వద్ద లేదంటూ అధికారికంగానే స్పష్టం చేశారు. కొంతమంది మాజీ సైనికులకు భూములు ఇచ్చామన్న రెవెన్యూ వర్గాలు.. ఆ మాజీ సైనికుల చిరుమానా పత్రాలు, ఆధార్‌కార్డులు, ఇతర వివరాలు లభ్యం కావడం లేదని స్పష్టం చేశారు. చివరకు ఆ భూములు ప్రైవేటు వ్యక్తుల్లో ఎవరికి ఏ ప్రాతిపదికన ఇచ్చారన్న దానికీ సమాధానం లేదు. సిద్ధవటం-ఒంటిమిట్ట మండల సరిహద్దులో చూసినా ఇదే దుస్థితి. జౌకులపల్లి భూములకు సంబంధించీ సరైన వివరాలు అధికారుల వద్దే లేవు. ఒంటిమిట్ట పరిధిలో ఏకంగా కొండలకే ఎసరు పెట్టారు. మైలవరం, రాయచోటి, గాలివీడు, చెన్నూరు, మైదుకూరు, బి.మఠం, పెనగలూరు, చిట్వేలి.. ఇలా అనేక మండలాల్లో ఈ సమస్య స్పష్టంగా కనిపిస్తోంది. కడప జిల్లా సరిహద్దులోని ఓ మండలంలో ఓ అధికారే ఈ విషయంలో అన్నీ తానై కథ నడిపిస్తున్నారు. మండలంలో పంచడానికి ప్రభుత్వ భూమే లేదన్న రీతిలో రాసిచ్చేయడం కీలకంగా కనిపిస్తోంది. చివరకు లబ్ధిదారులకే తెలియకుండా వారి భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన ఘనులు తెరపైకి కనిపిస్తున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడుతో 'ఈనాడు' మాట్లాడగా జిల్లాలో రెవెన్యూశాఖను మెరుగు పరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందిపై పక్కా నిఘా ఉంచుతామన్నారు.

కడప పటేల్ రోడ్డులో చోరీ

కడప నేర వార్తలు, న్యూస్‌టుడే : కడప నగరంలోని పటేల్‌రోడ్డులో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. కాలనీలోని జయచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలసి బయటకు వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి వచ్చిన వారికి తాళం పగులగొట్టి ఉండడంతో ఖంగుతిన్నారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా పగులగొట్టి ఉంది. అందులో ఉన్న 25 తులాల వరకు బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీసీఎస్ పోలీసులు జాగిలాలతో రంగప్రవేశం చేశారు. వేలిముద్రల నిపుణులు ఆధారాలను సేకరించారు. జాగిలం వీధి చివర వరకు వెళ్లి ఆగింది. చిన్నచౌకు సీఐ రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైకాపా బలోపేతానికి కృషిచేయండి

- ఎమ్మెల్యే రోజా, మాజీమంత్రి వివేకానందరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: వైకాపా బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలని సినీనటి, నగరి ఎమ్మెల్యే రోజా, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి సూచించారు. వేంపల్లె మండలాధ్యక్షుడు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఇంట జరిగిన ఓ శుభ కార్యానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. భవిష్యత్తు వైకాపాదేనని, ఎవరూ ఆందోళనచెందకుండా పార్టీ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధంకావాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్‌వలి, మండల వైకాపా కన్వీనరు చంద్రఓబుళరెడ్డి, చింతలమడుగుపల్లె సహకారసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేంపల్లెలో ఓ శుభ కార్యానికి హాజరైన ఎమ్మెల్యే రోజా

రుణం.. సగం సగం

(మొదటిపేజీ తరువాయి) వ్యవహరించాల్సిన ఈ కమిటీలను బ్యాంకు అధికారులు, రాజకీయ నాయకులు నిర్దేశిస్తున్నారు. బ్యాంకులతో అప్పటికే లావాదేవీలు నడిపే వారికి, నగదు డిపాజిట్లు ఉన్న వారికి మాత్రమే బ్యాంకులు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇంటర్వ్యూలు, కమిటీల ఎంపికలతో సంబంధం లేకుండా బ్యాంకులు లబ్ధిదారులను ఎంపిక చేసుకుంటున్నాయి. బ్యాంకర్లు ఎంపిక చేసుకున్న అభ్యర్థులను ఆయా మండలాల కమిటీ ఖరారు చేస్తోంది.. బ్యాంకులు ఎంపిక చేయగా కొన్ని యూనిట్లను స్థానికంగా బలంగా ఉన్న రాజకీయ నాయకులకు వదిలేస్తున్నారు. వారు ఎవరి పేర్లను సూచిస్తే వారిని కమిటీలు ఎంపిక చేస్తాయి. అంటే ప్రభుత్వ పథకాల నుంచి రుణాలు పొందాలంటే ఆర్థిక బలమైనా ఉండాలి, రాజకీయ బలమైనా ఉండాలి. ఈ అవకాశమే బీసీ సంఘాల్లోని కొందరు వర్గ నాయకులకు అయాచిత వరంలా మారుతోంది. బీసీ కార్పొరేషన్ ద్వారా వ్యక్తిగత యూనిట్లకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి రూ.2 లక్షల చొప్పున రుణం ఇస్తోంది. ఇందులో లక్ష రాయితీగా అందజేస్తారు. బ్యాంకుల్లో పరపతి ఉన్న నాయకులు దరఖాస్తుదారులతో ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారు. రుణం మంజూరైన తర్వాత లబ్ధిదారుడికి లక్ష, పైరవీ చేసిన నాయకులకు రూ.లక్ష చెందేలా ఒప్పందాలు జరుగుతున్నాయి.

- బీసీ ఫెడరేషన్లరుణాలను పరిశీలిస్తే ఒక్కో ఫెడరేషన్‌కు రూ.30 లక్షలు రుణం ఇస్తారు. ఇందులో రూ.15 లక్షలు రాయితీ. తమ వర్గానికి పది ఫెడరేషన్లకు రుణాలు ఇవ్వాలని అధికారులపై ఒత్తిడి తీసుకురావటం చర్చనీయాంశంగా మారింది.
- ఫెడరేషన్ల రుణాల విషయంలోనూ సగం సగం పద్ధతిని పాటించాలని ఒప్పందాలు కుదిరాయి. వ్యక్తిగత రుణాలకు పైరవీలు చేస్తే రూ.10 వేలు ముట్టజెప్పాలని కొందరు నాయకులు దరఖాస్తుదారులకు తేల్చి చెబుతున్నట్లు సమాచారం.
- రాయచోటి ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు ఏకంగా పది ఫెడరేషన్లకు రూ.30 లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలని బీసీ కార్పొరేషన్ అధికారులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చారు. ఒకే ప్రాంతం నుంచి పది యూనిట్లకు రుణం ఇవ్వటం సాధ్యం కాదని అధికారులు చేతులెత్తేయటంతో ఆ నాయకుడు రాజకీయ బలాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ రుణాలు విడుదల చేస్తే ఒక్కో యూనిట్‌కు రూ.15 లక్షల చొప్పున రూ.కోటిన్నర ఒప్పందం ప్రకారం పక్కదారి పట్టే అవకాశం ఉంది.
- కడప రామాంజనేయపురానికి చెందిన ఓ వర్గ నాయకుడు కనీసం 5 ఫెడరేషన్లకు రుణాలు ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. ముద్దనూరు మండలానికి చెందిన ఓ నాయకుడు ఇదే తరహాలో వ్యవహారాలను నడుపుతున్నారు.
- కమలాపురం నియోజకవర్గంలో ఓ మహిళ ఇప్పటికే బినామీ పేర్ల మీద రుణాలు తీసుకుని మళ్లీ కొత్తగా దరఖాస్తులు ఇచ్చారని తెలిసింది. ఆమె సూచించిన వారికి రుణాలు ఇవ్వకపోవటంతో రాజధాని స్థాయిలో చక్రం తిప్పటానికి సమాయత్తం అవుతున్నారు.
- సాధారణంగా వ్యక్తిగత రుణాలు, బృంద రుణాలు ఇచ్చిన తర్వాత లబ్ధిదారులు చేపట్టిన యూనిట్లను బ్యాంకర్లు తనిఖీ చేసేవారు. దరఖాస్తులో చెప్పినట్లు యూనిట్లను స్థాపించకపోతే రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించే వారు. రెండేళ్ల నుంచి బ్యాంకులు ఆయా యూనిట్లను తనిఖీ చేసిన దాఖలాలు లేవు. రుణం తీసుకున్న వారు ఆ సొమ్ముతో ఏం చేస్తున్నారని అడిగే వ్యవస్థ లేదు. దీంతో దళారులు సొమ్ము చేసుకుంటున్నారు.

ఫిర్యాదులు వస్తే చర్యలు

-రామచంద్రారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ

ఒకే ప్రాంతానికి పది యూనిట్లు మంజూరు చేయాలని కోరిన మాట వాస్తవమే. జిల్లాలోని అన్ని ప్రాంతాల వారికి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ అంశంలో ఒత్తిడికి తలొగ్గం. కమలాపురం నియోజకవర్గంలోని ఓ మహిళ గతంలో తీసుకున్న రుణాలపై వివిధ స్థాయిలో ఆరోపణలు రావటంతో విచారణ జరిపిస్తున్నాం. విచారణ అనంతరం పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం. కమీషన్ తీసుకుని రుణాలు ఇప్పిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

అతిథి తరలిరాగా....



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ



కవాతులో మహిళలు..

చిరు భారతం



స్కాట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం



తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ



వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము



శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన

విరబూసిన సంస్కృతి



విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం



కళ్లల్లో స్వేచ్ఛా కాంతి

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేడుక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం



ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..



అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం



సాహసమే ఊపిరిగా...



వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం



బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్



ఉరిమే ఉత్సాహం



ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం



జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల



ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి



పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి



వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం



తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..



పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

40వ రోజుకు ఉక్కు దీక్షలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కడపలోని కోటిరెడ్డికూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు మంగళవారంతో 40వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను రాయలసీమ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగమూర్తి ప్రారంభించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు. మూడేళ్లు అవుతున్నా.. అతీగతీ లేకపోవడం దుర్మార్గమని అన్నారు. రాయలసీమ ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకకు నెట్టబడిందని, ఇప్పటి పాలకులైనా సీమను కాపాడతారని ఇక్కడి ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. అయినా పాలకుల్లో చలనం లేదని, ఇంకా సీమకు ద్రోహం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ఎక్కువ శాతం రాష్ట్రాన్ని పాలించిన వారిలో సీమవారే ఉన్నారని, కానీ ఈ ప్రాంత అభివృద్ధిని మరచారని అన్నారు. స్వార్థ రాజకీయాల ఫలితంగా నేడు రాయలసీమ రాళ్లసీమగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి, రాయలసీమ ప్రాంతాన్ని ఆదుకోవాలని కోరారు. యువత ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వెంకట సుధాకర్, ప్రసాద్, విజయ్, సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.



దీక్షలను ప్రారంభిస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగమూర్తి

అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్‌నకు విద్యార్థుల ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి అంతర్ జిల్లా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 11 నుంచి 13 వరకు కాకినాడలో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జిల్లా క్రీడా పాఠశాల విద్యార్థులు ఆరు బంగారు పతకాలు, 16 కాంస్యం, 14 రజత పతకాలు సాధించారు. క్రీడా పాఠశాల ప్రత్యేకాధికారి ఎ.నటరాజరావు, చీఫ్ కోచ్ పి.వరప్రసాద్‌రెడ్డి, శిక్షకుడు నౌషద్ బాషా క్రీడా విద్యార్థులను అభినందించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా.4:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ.2:30, రా.09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

HBO: ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, మధ్యాహ్నం: 01-59 ఎస్కేప్ టు విక్టరి, సాయంత్రం: 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, రాత్రి: 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

పశుపోషణలో పచ్చిమేతల ప్రాధాన్యం

రోజుకు ఒక పాడి పశువుకు 30-40 కిలోలు, సంవత్సరానికి 11-13 మెట్రిక్ టన్నుల పచ్చిమేత అవసరమవుతుంది. నీటి వసతిగల ఎకరా భూమిలో పండించిన పచ్చిమేత 5-6 పశువుల పోషణకు సరిపోతుంది. పశుగ్రాసాలను సాగు చేయడం వలన సంవత్సరం పొడవునా పచ్చిమేత లభ్యమవడమే కాక దాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని చిత్తూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.

పాల ఉత్పత్తి సామర్థ్యం.. జన్యుపరంగా మేలైన జాతితో పాటు 60 శాతం వరకు మేపుపై ఆధారపడి ఉంటుంది. పోషక విలువలతో కూడిన పశుగ్రాసాన్ని పశువుకు అందిస్తే అధిక పాల దిగుబడులు వస్తాయనిపొందవచ్చునని చెప్పారు.

పచ్చిమేత ప్రాముఖ్యత: పశుగ్రాసాల్లో పశువుకు కావలసిన విటమిన్-ఎ, విటమిన్-ఇ, కాల్షియం, భాస్వరం లాంటి ఖనిజ లవణాలు, కొవ్వు పదార్థాలు, పిండి పదార్థాలు, మాంసకృత్తులు సమృద్ధిగా లభ్యమవుతాయి. పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశుగ్రాసాలను మేపటం వలన వ్యాధి నిరోధక శక్తి పెంపొంది ఆరోగ్యంగా ఉంటూ వ్యాధుల బారిన పడవు. పాల ఉత్పత్తి 20-25 శాతం వరకు పెరుగుతుంది. దీంతో రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి. పునరుత్పత్తి సామర్థ్యం సక్రమంగా ఉంటుంది. పశువులు సకాలంలో ఎదకు వచ్చి చూలు కడతాయి. ఈతల మధ్య వ్యవధి తగ్గుతుంది. సంవత్సరానికి ఒక లేగదూడ, 10 నెలలు పాలు పొందే అవకాశముంటుంది. ఈనిన పశువులు 90 రోజులలో ఎదకు వచ్చి చూడి కడతాయి. లేగదూడలు రోజుకు 500 గ్రాముల చొప్పున బరువు పెరుగుతాయి. పడ్డలు, పెయ్యలు త్వరగా పెరిగి ఎదకు వచ్చి చూలు కడతాయి. పశువులు ఆరోగ్యంగా, బలిష్టంగా ఉండి చక్కటి పని సామర్థ్యం కలిగి ఉంటాయి.



పచ్చిమేత రకాలు

ధాన్యపు జాతి: జొన్న, సజ్జ, మొక్కజొన్న, హైబ్రిడ్ నేపియర్, పారాగడ్డి, ఏపీబీయన్-1, ఏపీబీయన్-2, కో-3, కో-4.

కాయజాతి: పిల్లిపెసర, జనుము, అలసంద, లూసర్న్, బర్సీమ్, హెడ్జ్ లూసర్న్, సిరాట్రో, స్టైలోలు ప్రధానమైనవి.

పశుగ్రాసంగా ఉపయోగపడే చెట్లు: సుబాబుల్, ఆవిశ, దిరిసెన, రావి, మర్రి, నల్లతుమ్మ మొదలైనవి. ఈ చెట్ల ఆకులు పశువులకు పుష్టికరమైన ఆహారం సమకూరుస్తాయి. పచ్చిమేత కొరతగా ఉన్నప్పుడు ఆకులను ఎండుమేతలో కలిపి పెడితే పాల దిగుబడి తగ్గదు.

నిల్వ చేసుకోవడం: పచ్చిమేతను ఎండపెట్టి కుప్ప వేసుకొని నిల్వ చేసుకోవచ్చు. పాతర వేసి మాగుడు గడ్డిగా నిల్వ చేసుకోవచ్చు.

పచ్చిమేతల సాగు: పశుగ్రాసాల్ని వర్షాకాలంలో అనువైన సమయంలో పెద్దఎత్తున సాగు చేసి 'హే'రూపంలో గాని, సైలేజి రూపంలో గాని నిల్వ చేసుకుని పశుగ్రాసం కొరత సమయంలో వాడుకునే వీలుంటుంది.

పచ్చిమేత వాడే విధానం: పచ్చిమేతను చాఫ్‌కట్టర్‌తో గాని కొడవలితో గాని 1 అంగుళం సైజు ముక్కలుగా కత్తిరించి మేపాలి. ముక్కలు చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఇష్టంగా, పూర్తిగా తింటాయి. వృథా కాదు. పచ్చిమేతలో భాగంగా ధాన్యపుజాతి గ్రాసాల్ని కలిపి మేపితే పాల దిగుబడులు పెరుగుతాయి.

జాగ్రత్తలు: విత్తిన 15 రోజుల్లోపు జొన్నజాతి పశుగ్రాసాలను, వాడిపోయిన, పూర్తిగా ఎదగని లేత గడ్డిని పశువులకు మేపకూడదు. ఈ గ్రాసాన్ని తిన్న పశువులు నోటి, ముక్కు నుండి స్రావాలతో, అపస్మారక స్థితిలోకి పోయి చనిపోతాయి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

బెట్టలో మొక్కజొన్న సంరక్షణ

వర్షాభావ పరిస్థితుల్లో మొక్కజొన్న సంరక్షణకు పాటించాల్సిన మెలకువలను మండల వ్యవసాయ అధికారి మాలతి సూచించారు. వర్షాభావం వల్ల తేలిక నేలల్లో విత్తిన పంటలో ఆకులు ముడుచుకుంటాయి. మొక్కలను కాపాడేందుకు.. లీటరు నీటికి 5 గ్రాములు మల్టి-'కె' కలిపి పిచికారి చేసుకోవాలి. దీంతో మొక్కజొన్న బెట్టను కొంతవరకు తట్టుకోగలుగుతుంది. ఈ విధానంతో కొన్ని రోజుల వరకు వర్షాభావ పరిస్థితులను అధిగమించే అవకాశం ఉంది.

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్నను కాండంతొలిచే పురుగు ఆశిస్తుంది. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉంది. వీటి పిల్లపురుగులు ఆకుల పైనుండే పత్రహరితాన్ని తింటాయి. తర్వాత ముడుచుకుని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తర్వాత పొడవాటి చిల్లులు లేదా చిన్న రంధ్రాలు ఆకులపై ఏర్పడతాయి. ఈ పురుగులు పెద్దవై పెరిగే అంకురాన్ని తినడం వల్ల మొగి ఎండిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున మొక్కల సుడిలో వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ ఎకరాకు 320 మి.లీ., 200 లీటర్ల నీటిలోకలిపి పైరుపై పిచికారి చేయాలి.

చిత్తశుద్ధితోనే ఉద్యోగికి గుర్తింపు

జెండా ఆవిష్కరణలో కలెక్టర్ బాబూరావు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధి ఉండాలి.. అప్పుడే పేదలకు సాయం చేసే అవకాశం ఉంటుంది. ఉద్యోగులంతా సేవకులుగా పని చేయాలి లేకపోతే తీసుకున్న జీతానికి ఫలితం ఉండదు' అని కలెక్టర్ బాబూరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తాను కడప జిల్లాలో పేదల కష్టాలను ప్రత్యక్షంగా చూస్తున్నాని మీరు కూడా అలా చేస్తే ప్రభుత్వ పథకాను పేదలకు అందించి వారి జీవితాల్లో వెలుగులు తీసుకురావచ్చన్నారు. ఓ గ్రామంలో మూడు నెలలుగా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు కోడిగుడ్లు, పౌష్టికాహారం అందలేదని అది కూడా తాను పరిశీలిస్తే నిజాలు వెల్లడయ్యాయని ఇలాంటి పరిస్థితులుండటం దురదృష్టకరమన్నారు. మీరు చేస్తున్న సేవలకు పేదల సంతోషంగా ఉన్నప్పుడే మేలు జరుగుతుందని ఆ సేవ నిత్యం అందించాలని కోరుకుంటున్నట్లు వివరించారు. కడప హౌస్‌ను సుందరంగా తీర్చిదిద్దామని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు కలెక్టర్ బంగళాలో కూడా బాబూరావు నాయుడు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ-2 శివారెడ్డిలతో పాటుగా వివిధ శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ బాబూరావు

అహింసా మార్గంలో గాంధీ పోరాటాలు

- స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చేందుకు మహాత్మాగాంధీ అహింసా మార్గంలో పోరాటాలు చేశారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కోర్టు ఆవరణంలో ప్రధాన న్యాయమూర్తి జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది పోరాటాలు చేశారని పేర్కొన్నారు. అలాంటి వారిలో అల్లూరి సీతారామరాజు ఒకరని తెలిపారు. ఎంతో మంది ఎన్ని చేసినా వారందరు దేశానికి స్వాతంత్ర్యం కోసమే చేశారని చెప్పారు. గాంధీ తరువాత అలాంటి మార్గంలో నడిచిన వారిలో నెల్సన్ మండేలా ఒకరని తెలిపారు. ఆయన తన దేశానికి స్వాతంత్ర్యం కోసం 22 ఏళ్ల పాటు జైళ్లలో ఉన్నారని పేర్కొన్నారు. భావి తరాల వారు స్వాతంత్ర్య సమరయోధులను విస్మరించరాదని పేర్కొన్నారు. అనంతరం కడప న్యాయవాదుల సంఘం భవనం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీనివాస మూర్తి, అన్వర్‌బాషా, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి యుయు.ప్రసాద్‌తో పాటు పలువురు మేజిస్ట్రేట్లు, కడప బార్ అధ్యక్షులు మస్తాన్‌వల్లీ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులుతో పాటు పలువురు న్యాయవాదులున్నారు.



జెండావందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

'కష్టపడే వారిని ప్రోత్సహించాలి'

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): విధి నిర్వహణతో పాటు కార్యాలయానికి సంబంధించిన పనులు చేయడంలో ఎవరైతే కష్టపడతారో వారిని ప్రోత్సహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ అన్నారు. కోర్టులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఓ వైపు కోర్టు విధులు, మరోవైపు కార్యాలయ పనులు చేసిన నలుగురు సిబ్బందిని జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జడ్జి వారికి బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నలుగురు ఎంతో కష్టపడి పని చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, సిబ్బంది ఉన్నారు.

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడపలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఏఆర్ డీఎస్పీ మురళీధర్‌లు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అలానే ఎస్పీ బంగళా ఎస్పీ బాబూజీ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. పోలీసు శిక్షణ కేంద్రంలో అదనపు ఎస్పీ జెండా ఎగుర వేశారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రంజిత్‌కు ఒకటో పట్టణ ఠాణా వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆల్-షిఫా మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం చేశారు. అలానే విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులుకు తిరుపతిలో ఐజీ కాంతారావు ఉత్తమ పోలీసు సేవా పతకాన్ని బహూకరించారు.





ఎస్పీ బంగళాలో జెండావందనం చేస్తున్న ఎస్పీ.. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు ఉత్తమ పోలీసు సేవా పతకాన్ని బహుకరిస్తున్న ఎర్రచందనం ఐజీ కాంతారావు

ఏపీకార్ల్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

పులివెందుల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ అత్యున్నత పశు పరిశోధన కేంద్రం (ఏపీ కార్ల్)లో వివిధ రకాల పరిశోధనలు జరిపే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి జేడీ ఆనంద్‌రావు అన్నారు. స్థానిక ఏపీ కార్ల్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ ప్రాంతాన్ని పాడిపరిశ్రమ కేంద్రంగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కేంద్రాన్ని అప్పటి ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు కావాల్సిన వివిధ రకాల పరిశోధనలు ఈ కేంద్రంలో త్వరలో జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. ఇందులో పశుసంవర్ధక శాఖ ఏడీ డేనియల్ ప్రసాద్, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి ఏడీ సునీల్, జినోమిక్స్ సంస్థ ఎండీ రత్నగిరి తదితరులు కూడా పాల్గొని పలు సూచనలు చేశారు.



మాట్లాడుతున్న సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి జేడీ ఆనంద్‌రావు



ముఖ్యమైన తేదీలు

★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 31 ఆగస్టు
★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: 2 సెప్టెంబరు
★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: 11 సెప్టెంబరు
★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

ప్రతిభ

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు Jobs

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ మొత్తం ఖాళీలు: 3562
★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:**
★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: **5 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✲ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
✲ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
✲ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీజీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: **11 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మొత్తం ఖాళీలు: 15.
★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
★ మెస్ సూపర్‌వైజర్ - 1.
★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**
★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోర్ ఆధారంగా.
★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు
★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

Mail your feedback to
pratibhadesk@eenadu.net

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1 లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: **2 సెప్టెంబరు**
★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు
★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: **31 ఆగస్టు**
★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీలు: సబ్ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: **22 సెప్టెంబరు**
★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: **11 సెప్టెంబరు**
వెబ్‌సైట్: **cbsenet.nic.in**

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.66 - 70): Study the following information carefully to answer the given questions.

In a college, there were 700 students in 2012. The college offers Engineering in five specializations - Computer Science, Civil, Electrical, Mechanical and Biotechnology. Out of the total number of male students in the college, 30% study Computer Science, 15% study Civil, 18% study Electrical, 12% study Mechanical and the remaining students study Biotechnology. Out of the total number of female students in the college, 35% study Computer Science, 5% study Civil, 20% study Electrical and 15% Study Mechanical. There are 75 female students in Biotechnology.

66. The number of male students in Biotechnology is what percent more than the number of female students studying in the same course?

1) $35\frac{1}{2}$ 2) $37\frac{1}{6}$ 3) $33\frac{1}{3}$ 4) $35\frac{1}{8}$ 5) $34\frac{1}{6}$

67. What is the respective ratio between the male students in Computer Science and the number of female students studying in the same course?



1) 15 : 8 2) 13 : 9 3) 8 : 7 4) 10 : 9 5) 4 : 3

68. What is the difference between the total number of female students in Electrical and Mechanical together and total number of males studying in the same courses together?

1) 12 2) 19 3) 15 4) 11 5) 17

69. The total number of male students in Civil and Computer Science together is what percent of the total number of students (male and female) studying in these two courses together?

1) 66 2) 62.5 3) 64 4) 65 5) 60

70. What is the average number of students (male and female) in Mechanical and Biotechnology?

1) 132 2) 124 3) 134 4) 128 5) 138

Directions (Q.71 - 75): What approximate value will come in place of the question mark (?) in the following questions? (You are not expected to calculate the exact value.)

71. 465.84 + 764.86 – 211.99 = ?

1) 1100 2) 1080 3) 1000 4) 1020 5) 1060

72. 149.9% of 149.9 + 149.9 = ?

1) 375 2) 400 3) 350 4) 425 5) 450

73. $3001 \times 749 \div 1001 - 1399 = ?$

1) 650 2) 700 3) 950 4) 850 5) 1000

74. $\sqrt{2642} - \sqrt{1156} + \sqrt{459} = ?$

1) 50 2) 90 3) 40 4) 20 5) 30

75. $\frac{901}{29} \times \frac{91}{301} \div \frac{51}{599} = ?$

1) 140 2) 120 3) 60 4) 80 5) 110

76. A man sold a wristwatch for Rs.2,400 at a loss of twenty five percent. At what rate should he have sold the wrist-watch to earn a profit of twenty five percent?

1) Rs.3,600 2) Rs.4,000 3) Rs.3,500 4) Rs.3,800 5) None of these

77. The average of five numbers is 56. If the average of first four numbers is 54, what is the value of the fifth number?

1) 68 2) 72 3) 56 4) 64 5) None of these

78. If a number is added to seven-ninth of thirty five percent of 900, the value so obtained is 325. What is the number?

1) 60 2) 120 3) 90 4) 180 5) None of these

79. The ratio between the three angles of a quadrilateral is 1 : 4 : 5 respectively. The value of the fourth angle of the quadrilateral is 60°. What is the difference between the value of the largest and the smallest angles of the quadrilateral?

1) 120° 2) 90° 3) 110° 4) 100° 5) None of these

80. What least number should be subtracted from 1740, so that it will be completely divisible by 88?

1) 156 2) 68 3) 58 4) 146 5) None of these

Key

66-3	69-5	72-1	75-5	78-5
67-3	70-3	73-4	76-2	79-1
68-3	71-4	74-3	77-4	80-2.

Explanations

1. A ≤ R ≤ N = G ≥ T > S

Conclusions

I. A < S: Not True

II. A = S: Not True

(2-3):

C > R ≤ E = T

R < Y; U ≥ E

C > R < Y

Y > R ≤ E ≤ U

C > R ≤ E = T ≤ U

2. Conclusions

I. C > Y: Not True

II. U ≥ Y: Not True

3. Conclusions

I. U ≥ R: True

II. T ≤ U: True

(4 – 5):

P ≥ R = B ≤ S

C ≤ B > Z

P ≥ R = B > Z

Z < R = B ≤ S

C ≤ B ≤ S

4. Conclusions

I. Z = P: Not True

II. S ≤ Z: Not True

5. Conclusions

I. C < S: Not True II. C = S: Not True

C is either smaller than or equal to S. Therefore, either Conclusion I or Conclusion II follows.

6.

$L \xrightarrow{+3} O \xrightarrow{-5} J$

$F \xrightarrow{+3} I \xrightarrow{-5} D$

$R \xrightarrow{+3} U \xrightarrow{-5} P$

$I \xrightarrow{+3} L \xrightarrow{+2} N$

$C \xrightarrow{+3} F \xrightarrow{-5} A$

7.

$B \xrightarrow{+1} C \xrightarrow{+2} E \xrightarrow{+3} H \xrightarrow{+4} L \xrightarrow{+5} \boxed{Q}$

(8 – 10):

7th	G
6th	C
5th	D
4th	A
3rd	F
2nd	E
1st	B

8. G lives on the topmost floor.

9. C lives immediately above D's floor.

10. F, D. B and G live on odd numbered floor. C lives on even numbered floor.

(11 – 15):

Person	Pen	Car	Watch
Suman	Parker	Mica	Samay
Mrudula	Cello	City	Citizen
Amir	Lamy	Santro	Timex
Veena	Lexi	WagonR	Titan
Harsh	Pointer	Swift	Fastrack

11. Suman likes Samay watch.

12. Harsh likes Pointer pen.

13. Harsh likes Fastrack watch.

14. Harsh likes Swift car.

15. Veena likes Titan watch.

16. It is requested to send another type of letter. It implies that format and emphasis of different types of letters is different. Again, it is clearly mentioned to send an official letter rather than semi-official letter on this subject.

Therefore, it is possible to send different types of letters on the same subject.

17. Only assumption I is implicit in the statement. The details of passengers are required for booking the tickets.

18. Clearly, both the assumptions are implicit in the statement.

19. The date of birth of Yasir is February 29. It means he was born in a Leap Year.

From statement I:

Leap Year between 2005 and 2011 was 2008.

From statement II:

2012 - 4 = 2008 and 2008 was a Leap year.

20. From statement I:

Out of 42 students, 38 play both chess and cricket and the remaining four play only cricket. Therefore, no student plays only chess.

(21-25):

Left Q R T X U P W V S Right (all facing north ↑)

21. V sits seventh to the right of Q.

22. Q and S are seated at two extreme ends of the line.

23. Three persons - T, X and U - are seated between R and P.

24. T sits fifth to the left of V. Q sits fifth to the left of P. X sits fifth to the left of S.

25. Seventh from the left ⇒ W

Fifth from the right ⇒ U

P sits exactly between U and W.

(26 – 30):

Day	Person	City
Monday	R	New York
Tuesday	M	Bangkok
Wednesday	S	Tokyo
Thursday	O	Paris
Friday	P	Seoul
Saturday	N	Madrid
Sunday	Q	London

26. O attended Seminar on Thursday and Thursday – 1 = Wednesday.

N attended Seminar on Saturday and Saturday – 1 = Friday.

Q attended Seminar on Sunday and Sunday – 1 = Saturday.

S attended Seminar on Wednesday and Wednesday – 1 =Tuesday.

M attended Seminar on Tuesday and Tuesday + 2 = Thursday.

27. N attended Seminar in Madrid on Saturday.

28. P attended Seminar in Seoul on Friday.

29. The combination Thursday - O - Paris is correct.

30. R attended Seminar in New York on Monday.

M attended Seminar exactly between R and S.

P attended Seminar in Seoul on Friday.

31. The inference is definitely false. An example cannot support the inference.


32. The inference seems to be false as the use of term 'most' makes the inference doubtful. But the first part talks about the same.

33. Clearly, the inference is definitely true.

34. The advice is meant for all who are associated with business. Therefore, the inference is probably true.

35. In the passage it is mentioned that the author saw the film 'The wizard Oz' three times. It does not imply that he watches most movies more than twice.

36.



I. ✔✕ II. ✕✔

Either I or II follows.

(మిగతా వివరణలు రేపటి పేజీల్లో)



ఒకే ప్రశ్న



'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?

ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలిసిమెలిసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్తర్న్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

నవ్వుల జల్లులు!



తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?

రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస



తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?

వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



బాలభారతం

ఆగస్టు సంచిక

bb@ramojifoundation.org

Cell: 80085 51844

గబగబా అనండి!

- ▲ SANJEEV'S SIXTH SHEEP IS SICK
- ▲ DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?





బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W



జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8


రోడ్డు కుంగినచోట చీలిక ఇలా..


కుంగిపోయిన రెండు వరసల రహదారి

మళ్లీ కుంగిన రెండు వరసల రోడ్డు

లింగాల, న్యూస్‌టుడే: కర్ణపాపాయపల్లె సమీపంలో పులివెందుల-అనంతపురం రెండు వరసల తారురోడ్డు మళ్లీ కుంగడంతో వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా లింగాల చెరువుకు సాగు నీరు ఇచ్చేందుకు లింగాల కుడికాల్వ ప్రధాన కాల్వ నుంచి గొట్టపుమార్గం తవ్వుతున్నారు. పులివెందుల-అనంతపురం రెండు వరసల రోడ్డును తవ్వి ఈ ఏడాది మార్చిలో గొట్టపుమార్గం ఏర్పాటుచేశారు. ఇక్కడ నాసిరకంగా పనులు చేయడంతో గత నెలలో కురిసిన వర్షాలకు గొట్టపుమార్గం కిందకు వర్షపు నీరు చేరడంతో రోడ్డు కుంగిపోయింది. అనంతపురం, బెంగళూరుకు ఇది దగ్గరి దారి కావడంతో ఈ మార్గంలో నిత్యం నాలుగు చక్రాల వాహనాలు, ద్విచక్ర వాహనాలు భారీ సంఖ్యలో వెళతాయి. రోడ్డు బాగుందని వేగంగా వచ్చే వాహనచోదకులు అదుపుతప్పి కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. గత నెల 28న బలపనూరుకు చెందిన దంపతులు కర్ణపాపాయపల్లెకు వస్తూ వాహనం అదుపుతప్పి కిందపడడంతో మహిళకు తీవ్ర గాయాలై ఆస్పత్రి పాలైంది. అప్పట్లో ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలికంగా కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఈ నెలలో కురిసిన వర్షాలకు రోడ్డు మళ్లీ కుంగిపోయింది. ప్రమాదాల బారిన పడకముందే కుంగిన రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు కార్యాలయాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. అధికారులు, సిబ్బంది పాల్గొనగా సదరు కార్యాలయ ఉన్నతాధికారులు జెండా వందనం చేశారు.

★ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ కార్యాలయ ఆవరణలో సంస్థ పర్యవేక్షక ఇంజినీరు శివప్రసాద్‌రెడ్డి జెండాను ఎగుర వేశారు. అధికారులు, సిబ్బంది చేత వినియోగదారులకు మంచి సేవలు అందిద్దామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

★ కడప మార్కెట్ యార్డు ఆవరణలో కమిటీ ఛైర్మన్ శివారెడ్డి జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో ఉప ఛైర్మన్ మోహన్‌బాబు, యార్డు కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

★ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తార్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు సుజాతరెడ్డి, విజయభాస్కర్, చాన్‌అలి, వెంకటరమణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

★ భాజపా జిల్లా కార్యాలయంలో జాతీయజెండాను జిల్లా అధ్యక్షుడు శ్రీనాధరెడ్డి ఎగురవేశారు. అనంతరం తిరంగ యాత్రలో భాగంగా నగరంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి, కోటిరెడ్డి, ఏడురోడ్ల, గోకుల్, కృష్ణ, అప్సర కూడళ్ల మీదుగా బైక్ ర్యాలీని నిర్వహించి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. చలమారెడ్డి, రవీంద్రశర్మ, ఎరికలప్ప, లక్ష్మణ్‌రావు, సింధే భాస్కర్, గౌరినాధ్, భవానీరెడ్డి, శ్రీలక్ష్మి, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తినాయుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావు, జిల్లా పెన్షనర్ల సంఘం ఉపాధ్యక్షుడు పార్థసారధి, సుబ్బరాయుడు, సుబ్బరామయ్య, రమణ పాల్గొన్నారు.

గాంధీ పార్కును ప్రారంభించిన మంత్రి

కడప నగరపాలిక, న్యూస్‌టుడే: స్థానిక ఐటీఐ కూడలిలో నూతనంగా నిర్మించిన గాంధీ పార్కును 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు నూతనంగా తీర్చిదిద్దిన గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జాతీయ జెండాని ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. పార్కుని నిర్మించడంలో స్థానిక కార్పొరేటర్ బి.పార్వతి దంపతుల కృషిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రగతి పథంలో ప్రయాణించాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, హరిప్రసాద్, విశ్వనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నగరపాలిక కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, నగరపాలిక అధికారులు పాల్గొన్నారు.

ఆ మద్యం దుకాణాలు ఎత్తేయాల్సిందే

ప్రొద్దుటూరులో ర్యాలీ, మానవహారం

ప్రొద్దుటూరు పురపాలక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు వసంతపేట రామేశ్వరం రోడ్డులో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం మద్యం వ్యతిరేక ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ర్యాలీ, మానవహారం నిర్మించాయి. పుర వీధుల్లో ర్యాలీగా పుట్టపర్తి కూడలి చేరుకున్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలను నివాసాల మధ్య ఏర్పాటు చేయించిందని నాయకులు ఈ సందర్భంగా విమర్శించారు. దీంతో మహిళలు, విద్యార్థినులకు భద్రత కొరవడిందన్నారు. వెంటనే ఆ దుకాణాలను రద్దు చేయించి తాగుబోతుల నుంచి తమకు విముక్తి కల్పించాలని వారంతా ప్లకార్డులు చేతబూని నినదించారు. మానవ హారం నిర్మించారు. ఐక్య వేదిక కన్వీనరు పద్మ మాట్లాడుతూ వసంతపేటలోని ఆ అయిదు మద్యం దుకాణాలను ఎత్తివేయించాలని ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆ దుకాణాల వద్దకొచ్చే మద్యంప్రియులతో మహిళలకు రక్షణ కొరవడిందన్నారు. ఏ తాగుబోతు మహిళలపై వీరంగం చేస్తారోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి దాపురించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనరు జయశ్రీ, విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య బొర్రా రామాంజనేయులు, కాంగ్రెసు పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొర్రె శ్రీనివాసులు, వైకాపా నాయకురాలు జింకా విజయలక్ష్మి, సీపీఐ నేతలు బి.రామయ్య, సుబ్బరాయుడు, సీపీఎం కార్యదర్శి కె.సత్యం, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం, సీనియర్ న్యాయవాది ముడిమెల కొండారెడ్డి, భాజపా సీనియరు నేత కొవ్వూరు బాలచంద్రారెడ్డి మాట్లాడారు.


ర్యాలీలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు


పుట్టపర్తి కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారిలా

విధినిర్వహణలో అలసత్వం వహిస్తే ఇంటికే

భవిష్యత్తులో ముగ్గురాయికి మంచి గిరాకీ ★ ఎండీ వెంకయ్యచౌదరి వెల్లడి


ఏపీఎండీసీ అధికారులు, భద్రతా సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎండీ

మంగంపేట(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : మంగంపేట ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)లో పని చేస్తున్న పొరుగుసేవలు, ఒప్పంద, శాశ్వత సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఇంటికి పంపిస్తామని ఆ సంస్థ ఎండీ వెంకయ్యచౌదరి హెచ్చరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మంగళవారం ఏపీఎండీసీ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరికీ జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వ కనీస వేతనం అమలు చేశామన్నారు. చాలా మంది రెగ్యులర్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించామన్నారు. ఏపీఎండీసీ అధికారులు, భద్రతా సిబ్బంది సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందరూ క్రమశిక్షణతో పని చేసి సంస్థను అభివృద్ధిబాటలో నడించాలన్నారు. మంగంపేట ముగ్గురాయికి పూర్వం ఉన్న మార్కెటింగ్ తీసుకొస్తామన్నారు. ప్రపంచ మార్కెట్‌లో మన ముగ్గురాయికి మంచి గిరాకీ వస్తుందన్నారు. అనంతరం జనరల్ మేనేజర్లు కేదర్‌నాథ్‌రెడ్డి, శివబాబులతో చర్చించారు. రానున్న రోజులలో ముగ్గురాయి వ్యాపారం ఎక్కువగా జరుగుతుందన్నారు. అనంతరం గనులను పరిశీలించారు. ఉన్న రీచ్‌లలో పనులు చురుకుగా నిర్వహించేందుకు బెంచ్‌లను అనుకులంగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం డంపింగ్ ప్రాంతం, గని పరిసరాలను పరిశీలించారు. మంగంపేట వాసుల కోసం నూతనం ఏర్పాటు చేసిన ఏపీఎండీసీ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది ఎవరు ఏ సమయంలో విధులు నిర్వహిస్తున్నారు..ఎలాంటి రోగాలకు ప్రజలు ఎక్కువగా వసున్నారో అడిగి తెసుకున్నారు. పంచాయతీ కార్యాలయం, చౌకదుకాణం, తపాలా కార్యాలయం, పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ బెనర్జీ, ఏపీఎండీసీ సిబ్బంది సగినాల సుబ్రమణ్యం, మనోహర్, మహేష్ పాల్గొన్నారు.

భత్యం పెంచాలని..

ఏపీఎండీసీలో పని చేస్తున్న పొరుగుసేవలు, శిక్షణార్థులకు గతంలో ఇస్తున్న 30 శాతం ప్రాజెక్టు అలవెన్స్‌ను అమలు చేయాలని సీఐటీయు, ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళవారం జనరల్ మేనేజర్ కేదర్‌నాథ్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో ఇస్తున్న 30 శాతం భత్యాన్ని కొనసాగిస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, అమరావతి, జి.కేశవులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తే సహించం

మైదుకూరు రోడ్డు (ప్రొద్దుటూరు) న్యూస్‌టుడే: గతంలో నియమించిన కమిషన్లు కాపులను బీసీల్లో చేర్చేందుకు అనర్హులని తేల్చాయని దీనికి భిన్నంగా ముఖ్యమంత్రి చెప్పడం తమకు అన్యాయం చేయటమేనని అఖిల భారతీయ యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు, ఐకాస ఛైర్మన్ అన్నా రామచంద్రయ్య తెలిపారు. మంగళవారం ఏపీ ఐకాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలే తెలుగు దేశం పార్టీకి వెన్నెముక అని చెప్పుకునే ముఖ్యమంత్రి వారి నడ్డివిరిచే విధంగా నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రంలో బీసీలు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఐకాస కన్వీనర్ యానాదయ్య, అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుసిగారి లక్ష్మమయ్య యాదవ్, కృష్ణాలయ యాదవ సేవాసంఘం ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అన్నా రామచంద్రయ్య

21న జిల్లా సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక కార్యక్రమం ఈనెల 21వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ పీఆర్ పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్టు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కె.రమణారెడ్డి, కార్యదర్శి జి.ప్రసాద్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు 2002 జనవరి 1వ తేదీ తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. వయోధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టుసైజు ఫొటోలు వెంట తెచ్చుకోవాలన్నారు. ఎంపికైనవారు సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

ఉనికి కోసం అసభ్యకరమైన భాష / ప్రతిపక్షనేతపై వాసు విసుర్లు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రతిపక్ష నేత జగన్ తమ ఉనికి కోసం అసభ్యకరమైన భాషను వాడుతున్నారని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనువాసులు రెడ్డి(వాసు) ధ్వజమెత్తారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రతి పక్షనేత జగన్ తన నోటికొచ్చినట్లు మాట్లాడే తీరు ఏమాత్రం మంచిది కాదన్నారు. 13 కేసుల్లో సీబీఐ ఛార్జిషీటు వేసుకున్న జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే హక్కు, అర్హత లేదన్నారు. పులివెందుల నియోజకవర్గానికి పంటలు ఎండిపోతుంటే సాగునీరు ఇచ్చిన ఘణత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. ఆయన ఆలోచనలు వ్యతిరేఖ శక్తిలుగా మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. అశాంతిని మానుకుని ప్రభుత్వానికి సహకరిస్తే మంచిదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందన్నారు. ఎన్నికల్లో ప్రతిపక్ష నేతకు నంద్యాల ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. 24 గంటలూ సీఎం సీటుకోసం జపం చేయడం తప్ప ప్రజలు గురించి పట్టించుకోవడం లేదన్నారు. శ్రీశైలం కృష్ణా జిల్లాల ద్వారా వెలిగల్లు ప్రాజెక్టుకు నీరందించి రాయచోటి మండలంలోని ఎనిమిది గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.22కోట్లు ముఖ్యమంత్రి అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె-రామాపురం మండలాలకు ఝరికోన నుంచి తాగునీటిని మార్చిలోపు పనులు పూర్తి చేసి తాగునీరందిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మండల యువ నాయకుడు కాలాడి వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీనువాసులురెడ్డి

సమర్థతే కొలమానం.. బహుమతితో ప్రోత్సాహం



మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జేసీ-2 బి.శివారెడ్డి

ఉద్యోగుల సమర్థతతోనే ప్రగతి సాధ్యం.. అలాంటి వారిని సన్మానించుకోవడానికే స్వాతంత్ర్య దినోత్సవం ఒక వేదిక అని జిల్లా బాధ్య మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఆయన ఉత్తమ సేవా పత్రంతో సన్మానించారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 318 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో అధికారులు, సిబ్బందికి అందజేశారు. జిల్లా మంత్రి ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ బాబూరావు, ఎస్పీ బాబూజీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం కట్టిపడేశాయి. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నువ్వా.. నేనా అన్నట్లుగా ఒకరిని మించిన ప్రదర్శన ఒకరు చేశారు. దీంతో మంత్రులు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

- న్యూస్‌టుడే, కడప బృందం



సిద్దవటం కోటలో జెండా పట్టుకున్న భరతమాత వేషంలో విద్యార్థిని



ఎస్వీ నాగేశ్వరరావు స్పెషల్ కలెక్టర్ | ఐ.జె.విజయకుమార్ డ్వామా పీడీ | డి.మధుసూదన్‌రెడ్డి ఏపీఎంఐపీ పీడీ | పి.చంద్రమౌళేశ్వరరెడ్డి నగరపాలక కమిషనర్ | టి.ఆర్.విజయ్‌కుమార్ జిల్లా ఇన్ఫర్మేషన్ అధికారి | శ్రీలక్ష్మీ ఎస్సీకార్పొరేషన్ ఈడీ | ఎం.రామచంద్రారెడ్డి బీసీ కార్పొరేషన్ ఈడీ | వి.తిప్పేస్వామి సీపీవో | సీ.హెచ్ సుబ్రమణ్యం డీపీవో | పి.శైలజ డీఈవో | బి.ప్రతాప్‌రెడ్డి ఆర్జేడీ | ఎస్వీఆర్ ప్రసాద్ గృహనిర్మాణ పీడీ



అబ్దుల్ రౌఫ్ ఐఅండ్‌పీఆర్ | డి.ఠాగూర్‌నాయక్ వ్యవసాయశాఖ జేడీ | పి.మోక్షేశ్వరుడు డీఎంహెచ్‌వో | ఎ.హనుమాన్‌ప్రసాద్ ఎస్‌అండ్ ఎల్ఆర్, ఏడీ | పి.నాగేశ్వరరావు పీఆర్ ఎస్ఈ | పి.సంజీవరావు ఆర్‌డబ్ల్యుఎస్‌అండ్ ఎస్ | ఎన్.ఖాదర్‌వలి డీఎఫ్‌వో | ఎస్.రవిశంకర్ డీఎఫ్‌వో | ఎం.బసిరెడ్డి డీటీసీ | కె.గోపాల్‌రెడ్డి మైనర్ ఇరిగేషన్ ఈఈ | సి.ప్రతాప్‌రెడ్డి డీజీపీ ఈఈ | డి.వెంకటరామయ్య మైనర్ ఇరిగేషన్ ఈఈ



కె.సోమశేఖరం సామాజిక అటవీ అధికారి | జి.నాగేశ్వరరెడ్డి సీసీఎస్ డీఎస్పీ | ఎం.భక్తవత్సలం ట్రాఫిక్ డీఎస్పీ | బి.శ్రీనివాసులు డీఎస్పీ | జె.ఆంజనేయులు ఎల్డీఎం | చిన్నరాయుడు ఆర్డీవో, కడప | బి.శ్రీనివాసులు నాబార్డు ఏజీఎం | సందీప్ నంబియార్ ఆర్ఎం ఎస్బీ అర్బన్ | జి.శ్రీనివాసులు ఆర్ఎం ఎస్‌బీ గ్రామీణ | ఆర్.అనూరాధ ఆర్ఎం సిండికేట్‌బ్యాంక్ | వి.సి.కె.ప్రసాద్ ఆర్ ఏపీజీబీ | పి.ఓబయ్య ఆర్ఎం ఏపీజీబీ



టి.ఆదినారాయణరెడ్డి మేనేజర్ ఏపీజీబీ | ఎన్.రామకృష్ణ మేనేజర్ ఏపీజీబీ | వి.ఆనంద్‌బాబు మేనేజర్ ఎస్బీఐ | ఎన్.రాజేష్ మేనేజర్ ఎస్బీఐ | ఎం.వెంకటేశ్వరప్రసాద్ మేనేజర్ సిండికేట్ బ్యాంక్ | ఎం.ఆరీఫ్ మేనేజర్ సిండికేట్ బ్యాంక్ | సి.శ్రీనివాసులురెడ్డి సిండికేట్ బ్యాంక్ | కె.లీలాప్రతాప్ రిట్స్ డైరెక్టర్ | మహాలక్ష్మి ఎస్‌హెచ్‌జీ | ఖాదర్‌బీ ఎస్‌హెచ్‌జీ | సి.సుబ్బరాజు ఉత్తమ రైతు | కె.మధుసూదన్‌రెడ్డి ఉత్తమ రైతు



జి.హరిప్రసాద్ ఎవరెస్టు విజేత | ఎన్.ఎ.శ్రీనివాసులు ఏడీ | ఆర్.దస్తగిరమ్మ వీఏఎస్ | బీవీ చంద్రశేఖర్ డీఎల్‌డీవో | పి.మహబూబ్‌ఖాన్ వీఎల్ఎస్‌వో | ఎం.రవీందర్‌నాథ్‌రెడ్డి ఏడీ | టి.సుకుమార్‌రెడ్డి హెచ్‌వో | డి.రామ్మోహన్ డిప్యూటీ ఈఈ | ఎం.సత్యరంగయ్య డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో | డి.సుగుణాకర్ మీ-సేవ | డి.సతీష్‌కుమార్ డిప్యూటీ ఈఈ | డి.స్వాతి ఏఈఎస్



ఇ.రవీంద్ర ఏడీఈ, కడప | ఇ.ఆనంద్ ఆర్‌అండ్‌బీ | పి.సూర్యకుమారి రిమ్స్ | ఎం.నారాయణనాయక్ ఆర్‌అండ్‌బీ | బి.శ్రీనివాసరెడ్డి ఆర్‌డబ్ల్యూ ఎస్ | కె.వి.ఎస్.ఎ.లక్ష్మీ ఏఏవో | పి.మోహన్‌రెడ్డి ఏఎస్‌డబ్ల్యూవో | పి.నాగరాజు డీఈ | ఎం.సుబ్రమణ్యం ఈఈ, కడప.